RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

నిజం మా నైజం

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com

ఎడిటర్ : చింతల రామకృష్ణ సంపుటి : 13 సంచిక : 05 శుక్రవారం, ఏప్రిల్ 11, 2025, పేజీలు - 8 వెల : 3/-




# యంగ్ ఇండియా నా బ్రాండ్

## యంగ్ ఇండియా పోలీస్ స్కూల్‌కు శకుస్థాపనలో రేవంత్

**ఒక్కొక్కరిదీ ఒక్కో బ్రాండ్**
**సైనిక స్కూల్ తరహాలో పోలీస్ స్కూల్**
**విద్యారంగాన్ని పటిష్టం చేయడమే లక్ష్యం**



**హైదరాబాద్,ఏప్రిల్10 :** ఒక్కొక్కరికి ఒక బ్రాండ్ ఇమేజ్ ఉంటుందని...తన బ్రాండ్ యంగ్ ఇండియా అని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ఇది ప్రతీ పోలీస్ సిబ్బందికి అత్యంత ముఖ్యమైనదని, ఎన్నికల మేనిఫెస్టోలోనే పోలీస్ స్కూల్ అంశాన్ని పొందుపరిచామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. గురువారం రంగారెడ్డి జిల్లా, మంచిరేవులలో యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. ఆనాడు పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ సారథ్యంలో దేశంలో యూనివర్సిటీలకు పునాదులు పడ్డాయని, నెహ్రూ దార్శనికతతోనే మన దేశం ప్రపంచ దేశాలతో పోటీ పడే స్థాయికి చేరిందన్నారు. దేశ చరిత్రలో ఎంతో మంది ప్రధానులు, ముఖ్యమంత్రులు అయ్యారని, కానీ అందులో కొద్ది మంది మాత్రమే చరిత్రలో గుర్తుండి పోయారని అన్నారు. ఆ కొద్దిమంది తీసుకున్న నిర్ణయాలు చరిత్రను మలుపు తిప్పాయని, ముఖ్యమంత్రుల్లో ఒక్కొక్కరికి ఒక్కో బ్రాండ్ ఉందని చెప్పుకుంటున్నారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రూ.2 కిలో బియ్యంతో ఎన్టీఆర్ ప్రతీ పేదవాడి మనసులో స్థానం సంపాదించుకున్నారని, హైదరాబాద్‌లో ఐటీని అభివృద్ధి చేసి చంద్రబాబు నాయుడు ఒక బ్రాండ్ క్రియేట్ చేసుకున్నారని ముఖ్యమంత్రి కొనియాడారు. రైతు బాంధవుడిగా ప్రజలు వైఎస్‌ను గుర్తుంచు కుంటారని, అలాగే ఇవాళ తాను క్రియేట్ చేసిన తన బ్రాండ్ 'యంగ్ ఇండియా' మహాత్ముడి స్ఫూర్తితో యంగ్ ఇండియా బ్రాండ్‌ను తెలంగాణలో క్రియేట్ చేసుకున్నామని అన్నారు. దేశ భవిష్యత్ తరగతి గదుల్లోనే ఉందని, అందుకే ఎడ్యుకేషన్, ఎంప్లాయి మెంట్ అనేది మా బ్రాండ్ అని, నిరుద్యోగుల్లో సాంకేతిక నైపుణ్యంలో శిక్షణ అందించేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ-ని ఏర్పాటు- చేసుకున్నామన్నారు. ఆనంద్ మహేం ద్రను యూనివర్సిటీకి చైర్ పర్సన్‌గా నియమిం చుకున్నామని, ఇవాళ యూనివర్సిటీలో చేరిన ప్రతీ విద్యార్థికి ఉద్యోగ భద్రత ఉందని, దేశంలోనే ది బెస్ట్ యూనివర్సిటీగా యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని తీర్చిదిద్దేందుకు ప్రయత్నిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

## బడిబాట తరహాలో పిల్లలను గుర్తించాలి
## వారిని అంగన్ వాడీల్లో చేర్పించాలి

**అధికారులకు సూచించిన మంత్రి సీతక్క**



**హైదరాబాద్,ఏప్రిల్10 :** బడిబాట తరహా లో పిల్లలను గుర్తించి అంగన్‌వాడీల్లో చేర్పిం చాలని మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధన సరి అనసూయ సీతక్క సూచించారు. ప్రస్తుతం 30 కేంద్రాల్లో ఒక్క చిన్నారి కూడా లేకపోవడం, 198 కేంద్రాల్లో 5 మంది లోపే ఉండటం, 586 కేంద్రాల్లో 10 మంది లోపే ఉండటం ఆందోళన కలిగించే విషయం అని మంత్రి వ్యాఖ్యానించారు. తెలంగాణ సచివాలయం లో సీతక్క వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్, డైరెక్టర్ కాంతి వెస్లీ, ఇతర అధికారులు, జిల్లా సంక్షేమ అధికారులు పాల్గొన్నారు. సీతక్క పేర్కొన్నట్టుగా, పోషకాహార తెలంగాణే మన లక్ష్యం. అందుకు అంగన్‌వాడీ సిబ్బంది చిత్తశుద్ధితో పని చేయాలన్నారు.. రాష్ట్రంలో 313 అంగన్‌వాడీ కేంద్రాలు ఇంకా తెరుచుకోకపోవడాన్ని తప్పుపడుతూ, చిన్నారులు లేరనే సాకుతో వ్యవస్థను నిర్లక్ష్యం చేయవద్దని స్పష్టం చేశారు. సిబ్బందిని ఉత్తేజపరిచేందుకు త్వరలో గ్రేడింగ్ వ్యవస్థను ప్రవేశపెట్టనున్నట్టు మంత్రి తెలిపారు. మంచి గ్రేడింగ్ పొందిన సెంటర్ల సిబ్బందికి మరియు సంబంధిత జిల్లా అధికారులకు అవార్డులు అందిస్తామని చెప్పారు. అలాగే సరఫరా సామాగ్రిలో నాణ్యత లోపించినట్టయితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లల సంఖ్య పెరగాల్సిన బాధ్యత అధికారులదేనని మంత్రి స్పష్టం చేశారు. కందిపప్పు కొనుగోళ్ల విషయంలో నిబంధనల ప్రకారం ఈ-టెండర్ విధానాన్ని పాటించాల్సిన అవసరం ఉందని మంత్రి పేర్కొన్నారు.



## వైభవంగా శ్రీవారి వసంతోత్సవాలు ప్రారంభం

**తిరుమల :** తిరుమలలోని వసంతోత్సవ మండపంలో శ్రీవారి సాలకట్ల వసంతోత్సవాలు గురువారం శోభాయమానంగా ప్రారంభమయ్యా యి. వసంత రుతువులో శ్రీ మలయప్పస్వామి వారికి జరిగే ఈ ఉత్సవానికి 'వసంతోత్సవ'మని పేరు ఏర్పడింది. ఎండ వేడి నుండి స్వామివారు ఉపశమనం పొందేందుకు జరిపే ఉత్సవం కావడంతో దీన్ని ఉపశమనోత్సవం అని కూడా అంటారు. ఈ ఉత్సవంలో సుగంధాన్ని వెదజల్లే పుష్పాలతో పాటు పలురకాల మధుర ఫలాలను స్వామివారికి నివేదిస్తారు. ఈ వేడుకల కోసం ఆకర్షణీయంగా మండపాన్ని రూపొందించారు.

# జిన్ పింగ్ స్మార్ట్ అన్న ట్రంప్..

## వైట్ హౌస్ ఎక్స్ పోస్టులపై సెటైర్లు

**అమెరికా :** చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ చాలా తెలివైన వ్యక్తి అని, ఆయన తన దేశాన్ని ఎంతో ప్రేమిస్తారని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కొనియాడారు. ప్రస్తుతం చైనా దిగుమతులపై 125 శాతం టారిఫ్‌లు విధిస్తున్న నేపథ్యంలో ట్రంప్ ఈ వ్యా ఖ్యలు చేయడం విశేషం. సుంకాలను పరిష్కరించు కునేందుకు బీజింగ్ త్వరలోనే అమెరికాతో ఒక ఒప్పందానికి వస్తుందని తాను భావిస్తున్నట్లు ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. వైట్‌హౌస్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు."చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌కు ఎప్పుడు ఏం చేయాలో బాగా తెలుసు. దేశం అంటే ఆయనకు ఎంతో ప్రేమ. ఆ విషయం నాకు బాగా తెలుసు. జిన్‌పింగ్ గురించి కూడా తెలుసు. ఈ సుంకాలపై ఒక ఒప్పందం కుదుర్చుకుంటారని నేను అనుకుంటున్నా. త్వరలోనే దీనిపై చర్చించేందుకు అక్కడి (చైనా) నుంచి మాకు ఫోన్ కాల్ వస్తోందని భావిస్తున్నా. దానికి మేం సిద్ధంగా



ఉన్నాం" అని ట్రంప్ పేర్కొన్నారు.అంతకుముందు, ట్రంప్ పలు దేశాలపై విధించిన సుంకాలను తాత్కాలికంగా నిలిపివేశారు. అయితే, చైనాపై మాత్రం టారిఫ్‌ల విషయంలో ఆయన వెనక్కి తగ్గలేదు. తొలుత డ్రాగన్ దిగుమతులపై ఉన్న 25 శాతం సుంకానికి అదనంగా 34 శాతం విధిస్తున్నట్లు ట్రంప్ ప్రకటించారు. దీనికి ప్రతిగా చైనా కూడా అమెరికా ఉత్పత్తులపై 34 శాతం అదనపు సుంకం విధించింది. దీంతో ఆగ్రహించిన ట్రంప్, చైనాకు డెడ్‌లైన్ విధించి నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని, లేదంటే 100 శాతం టారిఫ్‌లు విధిస్తానని హెచ్చరించారు. దీనికి స్పందించిన బీజింగ్, అమెరికా ఉత్పత్తులపై 84 శాతం టారిఫ్ విధిస్తున్నట్లు ప్రకటించింది. ఈ పరిణామాల మధ్య ట్రంప్ తాజాగా మరో 50 శాతం కలిపి మొత్తంగా 125 శాతం టారిఫ్‌ను చైనాపై విధిస్తున్నట్లు ప్రకటించారు.

ఇదిలా ఉండగా, ప్రతీకార సుంకాలను విధిస్తూ ప్రపంచ దేశాలను ఒత్తిడికి గురిచేసిన ట్రంప్, చైనా మినహా ఇతర దేశాలకు టారిఫ్‌లపై కొంత ఊరట కల్పించారు. ఈ నేపథ్యంలో వైట్‌హౌస్ తన అధికారిక ఎక్స్ ఖాతాలో ఒక ఆసక్తికరమైన పోస్ట్ చేసింది. ట్రంప్, ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ఉన్న ఫోటోను షేర్ చేస్తూ "ఆయన పనిని ఆయనను చేసుకోనివ్వండి" అనే అర్థం వచ్చేలా క్యాప్షన్ ఇచ్చింది.




## హుటాహుటిన ఫామ్ హౌజ్ నుంచి ఆస్పత్రికి కేసీఆర్

**హైదరాబాద్ :** బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఏఐజీ ఆస్పత్రికి చేరుకున్నారు. జనరల్ హెల్త్ చెకప్ కోసం ఆస్పత్రికి వచ్చినట్లు ఆయన వ్యక్తిగత సిబ్బంది చెబుతున్నారు. వైద్యులు పలు హెల్త్ టెస్టులు చేశారు. రిపోర్టులు వచ్చాక కేసీఆర్ కండీషన్‌పై వైద్యులు క్లారిటీ ఇవ్వనున్నారు.గతంలో సోమాజీ గూడలోని యశోద ఆస్పత్రికి వెళ్లిన కేసీఆర్.. ఇపుడు ఎలాంటి ఆరోగ్య సమస్యలు వచ్చినా గచ్చిబౌలి ఏఐజీ ఆస్పత్రికి వెళ్తున్నారు. ఏడాది క్రితం కాలు జారి పడినప్పుడూ సోమాజిగూడ యశోదలోనే ఆయన తుంటికి ఆపరేషన్ చేశారు.

# పవన్ ఫ్యాన్స్ కు గుడ్ న్యూస్ చెప్పిన చిరంజీవి



**అమరావతి :** అగ్నిప్రమాదంలో గాయపడ్డ ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ కుమారుడు మార్క్ శంకర్ ఇంటికొచ్చేశాడని మెగాస్టార్ చిరంజీవి ట్వీట్ చేశారు. అయితే మార్క్ శంకర్ ఇంకా కోలుకోవాలి. మా కుల దైవమైన ఆంజనేయ స్వామి దయతో త్వరలోనే పూర్తి ఆరోగ్యంతో ఎప్పటిలాగే ఉంటాడు. ఆంజనేయ స్వామి ఓ పెద్ద ప్రమాదం నుంచి మా బిడ్డను కాపాడాడు.మార్క్ శంకర్ కోలుకోవాలని ప్రతి ఒక్కరూ మా కుటుంబానికి అండగా నిలబడ్డారు. నా తరఫున, పవన్ కల్యాణ్ తరఫున మీ అందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నాం అని మెగాస్టార్ చిరంజీవి ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు.రెండు రోజుల క్రితం ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ కుమారుడు మార్క్ శంకర్ సింగపూర్ లోని ఓ స్కూల్ లో అగ్నిప్రమాదానికి గురై గాయపడ్డాడు. ఈ ఘటనపై పవన్ ఫ్యాన్స్ ఆందోళన చెందారు.

# హైదరాబాద్‌లో భారీ వర్షం ఈదురుగాలులు



**హైదరాబాద్ :** హైదరాబాద్ నగరం చల్లబడింది. గురువారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నప్పటికీ.. సాయంత్రం ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. మేఘావృతమై నగరంలోని చాలా ప్రాంతాల్లో వర్షం కురిసింది. మియాపూర్, గచ్చిబౌలి ప్రాంతాల్లో భారీ వర్షం కురుస్తోంది. పంజాగుట్ట, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్ పరిసర ప్రాంతాల్లో కురిసిన వర్షానికి రోడ్లు జలమయ మయ్యాయి. మేడ్చల్, గగిల్లాపూర్ తదితర ప్రాంతాల్లోనూ తేలికపాటి నుంచి మోస్తరు వర్షం కురుస్తోంది. కాగా, క్యుములోనింబస్ మేఘాల ప్రభావంతో వర్షాలు కురుస్తున్నాయని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలిపింది. నగరంలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని పేర్కొంది. రానున్న 48 గంటలపాటు ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుందని తెలిపింది.హైదరాబాద్ తోపాటు పలు జిల్లాల్లోనూ ఈదురుగాలులు వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. ఎండల నుంచి ప్రజలకు ఈ అకాల వర్షాలతో ఉపశమనం లభించినప్పటికీ.. రైతులకు మాత్రం తీరని పంట నష్టాన్ని మిగిల్చుతున్నాయి. వరితోపాటు మామిడి, ఇతర పంటలు కూడా దెబ్బతినడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు.

మూడు రోజులపాటు వర్షాలుహైదరాబాద్ తోపాటు తెలంగాణ రాష్ట్రంలో రానున్న మూడు రోజులపాటు ఉరుములు మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వడగళ్ల వర్షం కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని వెల్లడించింది.గురువారం హైదరాబాద్ తోపాటు సంగారెడ్డి, వికారాబాద్, రంగారెడ్డి, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో ఉరుములు మెరుపులు, ఈదురు గాలతో కూడిన వడగళ్ల వర్షం కురుస్తుందని పేర్కొంది. ఈ జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది.

శుక్రవారంనాడు సూర్యాపేట, నల్గొండ, కామారెడ్డి, సంగారెడ్డి, మెదక్, జయశంకర్ భూపాలపల్లి,

ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ వెల్లడించింది.

## తెలంగాణ పల్లెలకు చేరువగా ఇంటర్నెట్
## ఐటి-శాఖ మంత్రి శ్రీధార్ బాబు వెల్లడి



**హైదరాబాద్,ఏప్రిల్10 :** ప్రతి ఇంటికి ఇంటర్నెట్ సౌకర్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, ఐటిశాఖ మంత్రిశ్రీధార్ బాబు అన్నారు. చివరి గ్రామం, చివరి ఇంటి వరకు ఫైబర్ కనెక్టివిటీ చేర్చే పనిలో ఉన్నా మని చెప్పారు. పేద, మధ్యతరగతి, పెద్ద తరగతి ప్రజలందరికీ సమానంగా సేవలు అందించాలన్నదే మా ధ్యేయం అని అన్నారు. ఫింగర్‌టిప్‌లో సమాచారం ఉండేలా సాంకేతిక వనరులు అందిస్తున్నాం. ఇవన్నీ అతి తక్కువ ధరకు అందించేందుకు ప్రయత్నిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం వచ్చే ఆరు నెలల్లో పూర్తి స్థాయిలో అందుబాటులోకి రానుందని అన్నారు. ఇప్పటికే నాలుగు గ్రామాల్లో పైలెట్ ప్రాజెక్ట్ విజయవంతంగా నడుస్తోంది. అక్కడ ప్రజలు ఎంతో హర్షిస్తున్నారని చెప్పారు. ప్రతి ఇంటిలో స్మార్ట్ టీవీ ద్వారా టెలిఫోన్, కంప్యూటర్ సదుపాయాలు లభించేలా తయారు చేస్తున్నారని, ఇది విద్య, సమాచారం పరంగా ప్రజలకు చాలా ఉపయోగకరంగా మారనుందని వి

## చెట్లను నరికివేస్తే చర్యలేవీ

**హైదరాబాద్,ఏప్రిల్10:** చెట్ల నరికివేత విషయంలో పేద రైతుకు ఒక న్యాయం, రేవంత్ రెడ్డికి ఒక న్యాయం ఉంటదా.. అని మా జీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు ప్రశ్నించారు. తాజ్‌కృష్ణ హోటల్‌లో సెంట్రల్ ఎన్విరాన్‌మెంట్ అడ్వైజర్ కమిటీకి కంచ గచ్చిబౌలి భూములపై ఫిర్యాదును ఇచ్చిన అనంతరంమాట్లాడారు. కంచ గచ్చి బౌలిలో రాష్ట్ర ప్రభుత్వం నియమ నిబంధనలు ఉల్లంఘించి పండుగ రోజుల్లో, సెలవు దినాల్లో అడవుల విధ్వంసానికి వన్య ప్రాణుల విధ్వంసానికి పాల్పడిన తీరును సెంట్రల్ ఎన్విరాన్‌మెంట్ అడ్వైజర్ కమిటీకి వివరించామని అన్నారు.



# తెలంగాణ రాష్ట్రానికి భారీ హెచ్చరిక

**హైదరాబాద్, ఏప్రిల్ 10:** తెలంగాణకు భూకంప హెచ్చరిక భయాందోళనకు గురిచేస్తోంది. రామగుండంలో భూకంపం వచ్చే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. భూకంప తీవ్రత గట్టిగా ఉంటుందని చెబుతున్నారు. ఆ భూకంప తీవ్రత హైదరాబాద్, అలాగే అమరావతి వరకు కూడా ఉంటుందని అంటున్నారు. తెలంగాణకు భూకంపం వచ్చే అవకాశం ఉందని ఎర్త్‌క్వేక్ రీసర్చ్ అండ్ అనాలసిస్ అనే సంస్థ స్పష్టం చేసింది. తమ పరిశోధనల ఆధారంగా తెలంగాణలో రామగుండం సమీపంలో భారీ భూకంపం సంభవించి అవకాశం ఉందని.. ఆ ప్రకంపనలు హైదరాబాద్, వరంగల్, అమరావతి వరకు చేరే అవకాశం ఉందని అందులో పేర్కొంది.అయితే ఎర్త్‌క్వేక్ రీసర్చ్ అండ్ అనాలసిస్ సంస్థ భూకంపం సూచనలను ఎవరూ కూడా ధృవీకరించని పరిస్థితి. ప్రభుత్వ వర్గాలు గానీ, శాస్త్రీయ సంస్థలు ఎవరూ ధృవీకరించడం లేదు. భూకంపాలను కచ్చితంగా ముందస్తుగా అంచనా వేయడం ప్రస్తుతం శాస్త్రీయంగా సాధ్యం కాదని, ఇలాంటి సూచనలు తరచుగా నిర్ధారణకు నోచుకోవని అధికారులు చెబుతున్న మాట. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు పెసిఫిక్ జోన్ రెండు, మూడులో ఉన్నాయి. ఇవి తక్కువ నుంచి మోస్తారు భూకంప ప్రమాదాన్ని మాత్రమే సూచిస్తాయి. గతంలో ఈ ప్రాంతంలో కొన్ని చిన్న చిన్న భూకంపాలు సంభవించాయి. అవి ఏమాత్రం నష్టం కలిగించలేదు.రామగుండం పరిసర ప్రాంతాల్లో భారీ భూకంపం సంభవించే అవకాశం ఉందని అధికారిక సమాచారం. అయితే భూకంపాల విషయంలో అప్రమత్తంగా ఉండటం మంచిదే. కానీ నిర్ధారణలేని సమాచారంపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కేంద్ర ఐఎండీకి సంబంధించిన అధికారులు చెబుతున్నారు. ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో గతంలో చిన్న నుంచి మోస్తారు తీవ్రత గల భూకంపాలు చోటు చేసుకున్న విషయం తెలిసిందే.

# దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు

**కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభం**
**ముందస్తుగా వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభం చేసుకోవడం సంతోషకరం**
**రేషన్ షాప్ ల ద్వారా పేదలకు సన్న బియ్యం ఇస్తున్న ఘనత ప్రజా ప్రభుత్వానిదే**
**వచ్చే వర్షాకాలం సీజన్లో రైతులు సన్న వడ్లు పండించి ప్రజా ప్రభుత్వానికి సహకరించాలని కోరిన దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్**



**అక్బర్ పేట భూంపల్లి. ఏప్రిల్ 10 (వాస్తవ తెలంగాణ దినపత్రిక):** రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని మండల పరిదిలోని తాళ్లపల్లి గ్రామంలో ఐకెపి ద్వారా వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభోత్సవం చేసిన దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్. ఈ సందర్భంగా పాతూరి వెంకటస్వామి గౌడ్ మాట్లాడుతూ... రైతుల యొక్క వరి ధాన్యం చివరి దశలో ఉందని రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగవద్దని ముందస్తుగా తెలంగాణ ప్రజా ప్రభుత్వం వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తుందని తెలిపారు.రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ప్రభుత్వం ఎర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించు కోవాలని సూచించారు. దొడ్డు వడ్లు ఏ గ్రేడ్ రకం వడ్లకు 2320 రూపాయలను అలాగే సన్న వడ్లకు 500 బోనస్ కలిపి 2820 రూపాయలను ప్రభుత్వం చెల్లిస్తుందని తెలిపారు. రైతులు ఎవరు దళారులను నమ్మి మోసపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో వారి యొక్క వరి ధాన్యాన్ని అమ్ముకోవాలని తెలిపారు. వారంలోపు రైతులకు ప్రభుత్వం వడ్ల డబ్బులను వారి యొక్క బ్యాంకు ఖాతాలలో జమ చేస్తుందని తెలిపారు. గత బీఆర్ఎస్ పార్టీ హయంలో పంట పండిన తర్వాత కూడా కొనుగోలు చేయక రైతులకు తీవ్ర అన్యాయం చేశారని కానీ ఈ ప్రజా ప్రభుత్వం రైతుల యొక్క శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని ముందుగానే ప్రారంభించడం జరుగుతుందని. ఇది రైతు ప్రభుత్వం అని తెలిపారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం ప్రజలకు అందిస్తుంది కాబట్టి రైతులు కూడా వచ్చే వర్షాకాలం సీజన్ లో సన్న వడ్లను పండించి ఈ ప్రజా ప్రభుత్వానికి సహకరించాలని రైతులను ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో ఐకెపి సీసీ పరశు రాములు, వివోఏ స్వప్న, వివో లీడర్ గోపరి లలిత, వెలుపుల లావణ్య, పంచాయతీ సెక్రెటరీ అమరేష్, ఫీల్డ్ అసిస్టెంట్ స్వామి,నరసింహులు,బాలయ్య,సిద్దయ్య,రాజలింగం,దుబ్బరాజు, మహేష్, అర్జున్, చంద్రయ్య, రాజయ్య రైతులు పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డ్‌పై ప్రజాభిప్రాయ స్వీకరణ ఇప్పుడా?

**- ప్రభుత్వంపై మండిపడుతున్న గుమ్మడిదల రైతు జేఏసీ నేతలు**
**- 65వ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్ష**
**- నిరసనలో పరిశ్రమల ఉద్యోగుల సంఘీభావం**



**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:**ప్రజాభిప్రాయాన్ని పూర్తిగా విస్మరించి ముందుగానే డంపింగ్ యార్డ్ నిర్మాణ పనులు ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వంపై గుమ్మడిదల మండల రైతు జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) నేతలు తీవ్రంగా మండి పడ్డారు. నల్లవల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ప్యారా నగర్‌లో ప్రతిపాదించిన 152 ఎకరాల డంపింగ్ యార్డ్‌కు స్థానికుల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ప్రజల నిరసనగా చేపట్టిన రిలే నిరాహార దీక్షలు గురువారం 65వ రోజుకు చేరాయి.ఈ నిరసన కార్యక్రమంలో గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని బొంతపల్లి శ్యామ్ పిస్టింగ్ పరిశ్రమ ఉద్యోగులు పాల్గొని సంఘీభావం తెలిపారు. “ఇది కేవలం గ్రామస్తుల సమస్య కాదని, సమీప ప్రాంతాల ప్రజల ఆరోగ్యానికి ముప్పుగా మారే నిర్ణయం.ఈ అంశంలో ప్రభుత్వం బాధ్యతతో వ్యవహరించాలి అని వారు పేర్కొన్నారు.ఈ సందర్భంగా జేఏసీ నేతలు మాట్లాడుతూ ప్రజలతో ఎటువంటి సంప్రదింపులు లేకుండా, ఎలాంటి ప్రజాభిప్రాయం స్వీకరించకుండా డంపింగ్ యార్డ్ నిర్మాణాన్ని ప్రారంభించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని అన్నారు. ఇప్పుడు నిరసనలు ఊపందుకున్న తర్వాత ప్రజాభిప్రాయ స్వీకరణ చేపడతారా అని ప్రశ్నించారు? ఇది కాదే సరైన కాదని రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్రంగా మండిపడ్డారు.అలాగే, ఇకనైనా ప్రభుత్వం బుద్ధి తెచ్చుకుని ఈ ప్రాజెక్టును ఆపాలని అన్నారు. ప్రజల స్పష్టమైన వ్యతిరేకతను 7 రోజుల్లో వేల సంఖ్యలో డాక్యుమెంటెడ్‌గా సమర్పిస్తాము. ఉద్యమాన్ని మరింత తీవ్రంగా కొనసాగించడానికి ప్రణాళిక సిద్ధం చేస్తున్నాం,” అని హెచ్చరిం చారు.ఈ కార్యక్రమంలో రైతు జేఏసీ అధ్యక్షులు జైపాల్ రెడ్డి, నాయకులు గోవర్ధన్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్, నాయ కులు చిమ్ములనరసింహారెడ్డి ఆలేటి శ్రీనివాస్ రెడ్డి, అభి శెట్టి రాజశేఖర్, దోమడుగు బాల్రెడ్డి,మద్దుల బాల్‌రెడ్డి,ఐలేష్, హుసేన్, మంద భాస్కర్ రెడ్డి, బిక్షపతి రెడ్డి,వాసుదేవరెడ్డి, జయపాల్‌రెడ్డి, బాల్‌రెడ్డి,సూర్యనారాయణ,కరుణాకర్, సంజీవరెడి ఉదయ్ కుమార్, యాదిరెడ్డి, తుడుంరవి,పరిశ్రమ ఉద్యోగులు మండల రైతు జేఏసీ నాయకులు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టు వృత్తి ఎంతో గౌరవమైనది ఎస్సై క్రాంతికుమార్ పాటిల్

**ప్రజా సమస్యలను అనునిత్యం అధికారులకు అందజేయడం హర్షనీయం**
**అనునిత్యం ప్రజల సమస్యలను వెతికి తీసి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమైనదని ఎస్సై పాటిల్ క్రాంతి కుమార్ అన్నారు**



**వాస్తవ తెలంగాణ న్యూస్‌లిరిపోర్టర్ రవికుమార్:**పుల్కల్ ఉమ్మడి మండల పరిధిలోని ఆయా దినపత్రికలో పనిచేస్తున్న ఆయా పత్రికల్లో పని చేస్తున్న పుల్కల్ ఉమ్మడి మండల పరిధిలోని జర్నలిస్టులు గురువారం నాడు పుల్కల్ మండల కేంద్రంలో ఉమ్మడి ప్రెస్ క్లబ్ కార్యాలయాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పుల్కల్ ఎస్సై పాటిల్ క్రాంతి కుమార్ హాజరై మాట్లాడుతూ ఇకముందు జర్నలిస్టులు ఆర్థికంగా సామాజికంగా ఎదగాలని ఆయన కొనియాడారు.ఎలాంటి జీతభత్యాలు లేకుండా అనునిత్యం ప్రజల సంక్షేమం కోసం ప్రజల బాగోగులు కోసం వార్త రూపంలో వార్తలు రాసి వారి సమస్యలను పరిక్షించే దిశగా విలేకరులు పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా పుల్కల్ ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు శివరత్నం మాట్లాడుతూ అనునిత్యం విలేఖరి ప్రజా సమస్యలను వెతికి తీసి వార్త రూపంలో రాసి అట్టి సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడం తమ దేయమన్నారు. విలేఖరి వృత్తి ఎంతో గౌరవప్రదం అయిందన్నారు. కత్తి మీద సాము లాంటిది విలేఖరి వృత్తిని ఉమ్మడి మండలంలో ఉన్న ప్రతి ఒక్క విలేకరు ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లడంలో ముందంజలో ఉండాలని ఆయన అన్నారు. ఇట్టి ప్రెస్ క్లబ్ ను ప్రతి ఒక్క రిపోర్టర్ అనునిత్యం ప్రజల సంక్షేమం కోసం వార్తలు రాయాలని ఆయన సూచించారు. అంతేకాకుండా ఎవరికి ఎలాంటి కష్టాలు వచ్చినా అనునిత్యం ప్రెస్ క్లబ్ సభ్యులు అందుబాటులో ఉంటారని ఆయన అన్నారు ఏ పార్టీ నాయకులైన ప్రెస్ మీట్ పెట్టాలంటే తమ ఉమ్మడి ప్రెస్ క్లబ్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించాలని అన్నారు. అంతేకాకుండా పుల్కల్ ఉమ్మడి మండల ఆయా గ్రామాల ప్రజలు తమ బాదసాధకాలు చెప్పాలనుకుంటే తమ ప్రెస్ క్లబ్ కార్యాలయంలో ఫిర్యాదు చేసుకోవాలని అన్నారు. కావున ప్రెస్ క్లబ్ ను రాజకీయ పార్టీలకు అతీతంగా అన్ని పార్టీల నాయకులు తమ సందేశాన్ని ఇట్టి కార్యాలయంలో చెప్పవచ్చు అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పుల్కల్ ఎస్సై పాటిల్ క్రాంతి కుమార్. బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మాచర్ల విజయకుమార్. పుల్కల్ మాజీ ఎంపిటిసి శ్రీనివాస్ చారి.పుల్కల్ మాజీ సర్పంచ్ మఠం సిద్దయ్య. సహకార సంఘం డైరెక్టర్ మహేష్ బాబు. బిజెపి మండలాధ్యక్షులు కుమ్మరి పాండరి. కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు తలారి అంజయ్య. ఆయా పార్టీల నాయకులు ఆయా గ్రామాల ప్రజలు ఉమ్మడి మండలంలో పనిచేస్తున్న విలేకరులు పాల్గొన్నారు

# తారా కళాశాలలో ముగిసిన రెండు రోజుల జాతీయ సెమినార్





**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్:**సంగారెడ్డి జిల్లా సదాశివ పేటతారా ప్రభుత్వ కళాశాల సంగారెడ్డిలో సామాజిక శాస్త్ర విభాగాల ఆధ్వర్యంలో పబ్లిక్ పాలసీని రూపొందించడంలో సామాజిక శాస్త్రాల పాత్ర బహుళ విభాగ దృక్పథం అనే అంశముపై జరిగిన రెండు రోజుల సెమినార్ ముగిసిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె ఎస్ ఎస్ రత్నం ప్రసాద్ తెలిపినారు. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ సైన్స్ రీసెర్చ్, సదరన్ రీజినల్ సెంటర్ వారి ఆర్థిక సహకారంతో ఈ రెండు రోజుల పాటు నిర్వహించబడిన జాతీయ సెమినార్లో తెలంగాణతో పాటు వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన పరిశోధకులు టెక్నికల్ సెషన్స్ లో తమ పరిశోధనా పత్రాల ద్వారా పబ్లిక్ పాలసీ ఏ విధంగా ఉండాలి, పబ్లిక్ పాలసీ రూపకల్పనలో సామాజిక శాస్త్రాల పాత్ర ఏమిటి, అభివృద్ధికి పబ్లిక్ పాలసీకి మధ్య వైరుధ్యాలు ఏ విధంగా ఉన్నాయి, వాటి మధ్య అంతరాలను తొలగించుటకు ఎటువంటి చర్యలు తీసుకోవాలో చర్చించడం జరిగిందని తెలిపినారు. పరిశోధకులు రాజకీయ నిర్ణయాలు వాటి అమలు విధానాలు సరియైన విధంగా ఉండేటట్లు పబ్లిక్ పాలసీ ఉండాలని, పబ్లిక్ పాలసీ రూపకల్పనలో ఆర్థిక వనరులు, రాజకీయ నిర్ణయాలు, పాలనాపరమైన అడ్డంకులు దానికి ఉన్న చారిత్రిక నేపథ్యాలు మొదలగు వాటన్నింటిని పరిగణలోకి తీసుకోవాలని అభిప్రాయ పడినారు. ఈ కార్యక్రమ ముగింపు సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఐ సి ఎస్ఎస్ఆర్ సదరన్ రీజినల్ సెంటర్ హానర్ డైరెక్టర్ ప్రొఫెసర్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి సబ్జెక్టు కూడా మానవునికి సంబంధించినది అని, ప్రజల అవసరాలను తీర్చి వారి సంక్షేమానికి తోడ్పడేదిగా, ప్రజల సమస్యలను ప్రతి పందించేదిగా పబ్లిక్ పాలసీ ఉండాలని తెలిపినారు.అదే విధంగా రీసెర్చ్ పద్ధతులను అర్థం చేసుకొనకుండా సమాజాన్ని అర్థం చేసుకోలేమని సరియైన పబ్లిక్ పాలసీ రూపకల్పనలో సామాజిక6 శాస్త్రాలకు సంబంధించి పరిశోధన జరగవలసిన అవసరం ఉందని తెలిపినారు.ఈ కార్యక్రమానికి విచ్చేసిన గౌరవ అతిథులు ప్రొఫెసర్ గోపీనాథ్ రెడ్డి ఉస్మానియా విశ్వవిద్యాలయ అర్థశాస్త్ర విభాగానికి సంబంధించిన ప్రొఫెసర్ రాములు మౌలానా అబ్దుల్ కలాం జాతీయ విశ్వవిద్యాలయానికి చెందిన ప్రొఫెసర్ కామ్రుద్దీన్ ప్రొఫెసర్ వెంకటేశ్వర్లు తమ ప్రసంగాలలో మంచి పబ్లిక్ పాలసీ అనేది సమాజంలోని అవసరాలను తీర్చేదిగా ఉండాలని తెలిపినారు. ప్రతి కళాశాలలో సామాజిక శాస్త్రాలకు సంబంధించి రీసెర్చ్ ల్యాబ్స్ ను ఏర్పాటు చేస్తే విద్యార్థులు పరిశోధన పై ఆసక్తిని పెంచుకొని సామాజిక శాస్త్రాలకు, పబ్లిక్ పాలసీకి మధ్య ఉన్న సంబంధాన్ని అర్థం చేసుకొనుటకు అవకాశం ఉంటుందని తెలిపినారు. ప్రస్తుత కాలంలో ప్రభుత్వ విధానాలకు, ప్రజల అవసరాలకు మధ్య వైరుధ్యాలు ఉన్నాయని వీటిని తొలగించే విధంగా పబ్లిక్ పాలసీ ఉండాలని తెలిపినారు.ఈ కార్యక్రమములో సెమినార్ కన్వీనర్ డాక్టర్ మల్లిక డైరెక్టర్ డాక్టర్ జగదీశ్వర్, వైస్ ప్రిన్సిపల్ నిర్మల, కో కన్వీనర్ డాక్టర్ జోష్ణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ అనురాధ, కళాశాల అధ్యాపక బృందము రాష్ట్రములోని వివిధ కళాశాలలకు చెందిన అధ్యాపకులుపరిశోధకులు,విద్యార్థినివిద్యార్థులుతదితరులు పాల్గొన్నారు.

# పేదల ఆశాను నెరవేర్చిన సీఎం రేవంత్ రెడ్డి : రాష్ట్ర సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షులు మహిపాల్ రెడ్డి





**మనోహరబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :** ప్రతి పేదవారికి సన్న బియ్యం ఇవ్వాలనే సంకల్పంతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేస్తుందని రాష్ట్ర సర్పంచ్ ల ఫోరం మాజీ అధ్యక్షులు చిట్కుల మహిపాల్ రెడ్డి తెలిపారు . ప్రతి పేదవారు సన్నబియ్యం తినాలనే ఆశాను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నెరవేర్చారని అన్నారు. దేశ చరిత్రలోనే సన్న బియ్యం పంపిణీ చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని అన్నారు, పేదల కోసం పంపిణీ చేస్తున్న సన్నబియ్యాన్ని ప్రజలు అమ్ముకోకుండా తినాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లారెడ్డి ,తూప్రాన్ యూత్ అధ్యక్షులు శశిభూషణ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, కావేరి వెంకట్ రెడ్డి, రఘుపతి , నవీన్, మండల మైనార్టీ అధ్యక్షులు జావిద్ పాషా, సంతోష్, పంతులు నరసింహ చారి, నాగరాజ్ గౌడ్ ,అనిల్ రెడ్డి, ఉప సర్పంచ్ల ఫోరం మాజీ మండల అధ్యక్షులు ధర్మేందర్ , తూప్రాన్ మండల ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు బక్క సత్యనారాయణ గౌడ్, ఇర్ఫాన్ , నాగరాజ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# పారిదర్శకంగా ప్రజలకు సేవలను అందించండి

**- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి**
**- నూతన ఎమ్మార్వోకు సన్మానం**



**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:** మండల ప్రజలకు పారిదర్శకంగా సేవలను అందించాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి కోరారు. ఇటీవల గుమ్మడిదల మండలంలో నూతన ఎమ్మార్వో గా బాధ్యతలు చేపట్టిన పరమేశం ను గురువారం సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి పార్ట్ నాయకులు తన ట్రస్ట్ సభ్యులతో కలిసి మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు.. పారిదర్శకంగా సేవలను అందించాలని కోరారు.వీరితో పాటుగా నల్లవల్లి మాజీ సర్పంచ్ దోమడుగు శంకర్,సూర్యనారాయణ,దాసరిఆంజనేయులు చిరుమానిశ్రీనివాస్ నల్తూరి యాదగిరి,మధు,మ్యకల రవీందర్,కొత్త కృష్ణ, పాల్గొన్నారు.

# వ్యవసాయం దండగ కాదు పండగ

**వ్యవసాయం సమాజానికి కీలకం**
**జోగిపేట్ డివిజన్ ఆత్మ కమిటీ ప్రమాణస్వీకారంలో మంత్రి దామోదర రాజనర్సింహ**



**చౌటకూర్//వాస్తవ తెలంగాణ న్యూస్ కృష్ణ కాంత్ ప్రతినిధి ఏప్రిల్10:** చౌటకూర్ మండల పరిధిలోని సుల్తాన్పూర్ ఎమ్మెస్ ఫంక్షన్ హాల్లో గురువారం అందోల్ డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ గా నియమితులైన మల్లారెడ్డి మరియు డైరెక్టర్లు ప్రమాణ స్వీకారానికి హాజరై నియామక పత్రాలను అందజేశారు ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రైతుకు అండగా ఉండేది ప్రజా ప్రభుత్వం వ్యవసాయం దండగా కాదు పండగ గతం లో సింగూరు లిఫ్ట్ ప్రాజెక్టు నిర్మాణాలు చేపట్టాం సింగూరు కాలువలకు 170 కోట్లతో శాశ్విత పనులు పూర్తి చేస్తాం అందోల్ నియోజకవర్గానికి ఫార్మా పీజీ కాలేజ్ పీహెచ్సీ, అంబులెన్స్, పోలీస్ స్టేషన్, కేజీవిబి, పాఠశాలను కూడా అందిస్తాం సింగూరును టూరిజం హబ్ గా తీర్చిదిద్దుతాం నర్సింగ్ కాలేజ్ హాస్పిటల్ ట్రామా సెంటర్ 30 పడకల హాస్పిటల్ను మంజూరు చేస్తున్నాం వ్యవసాయంలో సాంకేతిక పద్ధతులను అనుసరించాలి నూతన వ్యవసాయ పద్ధతులను అవలంబిస్తున్న ప్రదేశాలను రైతులు సందర్శించాలి. అవి ఇక్కడ అమలు చేయాలి రైతులకు వ్యవసాయ సాంకేతిక పద్ధతులు అవలంబించి లబ్ది పొందాలిత్వరలో ఆత్మ కమిటీలను పూర్తి చేస్తాం దామోదర రాజనర్సింహ అన్నారు కార్యక్రమానికి జహీరాబాద్ పార్లమెంట్ సభ్యుడు సురేష్ షట్కార్ వివిధ మండలాల మండల అధ్యక్షులు సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# నూతన ప్రెస్ క్లబ్ కార్యాలయం ఏర్పాటు చేయడం శుభ సూచకం

**పుల్కల్ ఎస్సై క్రాంతి కుమార్ పాటిల్**



**చౌటకూర్//వాస్తవ తెలంగాణ న్యూస్ కృష్ణ కాంత్ ప్రతినిధి ఏప్రిల్ 10:**ఉమ్మడి పుల్కల్ మండల్ ప్రెస్ క్లబ్ కార్యాలయాన్ని ఉమ్మడి పుల్కల్ అధ్యక్షుడు శివరత్నంగురువారం ప్రారంభించారు కార్యాలయ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా పుల్కల్ ఎస్సై క్రాంతి కుమార్ పాటిల్ హాజరయ్యారు సందర్భంగా ఎస్సై క్రాంతి కుమార్ మాట్లాడుతూ పుల్కల్ చౌటకూర్ మండల్ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిల పని చేస్తున్న జర్నలిస్టులకు ప్రెస్ క్లబ్ లేదని స్థానిక జర్నలిస్టులు వారి కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకోవడం శుభ సూచికమని జర్నలిస్టులు ఆర్థికంగా సామాజికంగా ఎదగాలని అన్నారు ఈ కార్యక్రమానికి బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మాచర్ల విజయ్ కుమార్ పుల్కల్ మాజీ ఎంపిటిసి శ్రీనివాస్ చారి పుల్కల్ మాజీ సర్పంచ్ మఠం సిద్దయ్య మహేష్ బాబు బిజెపి మండల అధ్యక్షుడు కుమ్మరి పాండరి కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు తలారి అంజయ్య ఉమ్మడి మండల సీనియర్ జర్నలిస్ట్ అజ్మత్, ఆంజనేయులు సాధకలి ప్రభాకర్ బోయిన శ్రీనివాస్ వివిధ జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు

# పేదింటి పెళ్ళికూతురికీ పుస్తెమట్టేలు అందించినా బిఆర్ఎస్ నాయకులు రమేశ్ గౌడ్ బూడిద



**సిద్దిపేట జిల్లా వాస్తవ తెలంగాణ న్యూస్:**సిద్దిపేట జిల్లా రాయవరం గ్రామా వాస్తవ్యులు బక్కొల్లా యాదయ్య, కీర్తి శేషులు కనకవ్వ కూతురు పెళ్లికి రాయవరం బిఆర్ఎస్ నాయకులు బూడిద రమేశ్ గౌడ్ వారి ఆర్థిక పరిస్థితి నీ ఆలోచించి , బిఆర్ఎస్ పార్టి అధినాయకుడు తెలంగాణ తొలిముఖ్యమంత్రి మాజి, గజ్వేల్ ఎమ్మెల్యే కెసిఆర్ కళ్యాణ లక్ష్మీ పథకం నీ ఆదర్శంగా తీసుకుని ఒక పెదరికం లో ఉన్న ఆడకుతూరు పెళ్లికి పుస్తే మెట్టలను అందించాడు. కేసీఆర్ కళ్యాణ లక్ష్మీ, పలు పథకాల ఆదర్శంగానే ఇలా పేద కుటుంబనీకి తోచినా సహాయం చేస్తూ సాటి యువకులకు ఆదర్శంగా నిలుస్తూ మరియు సామాజిక కార్యక్రమాలపై దృష్టి సారిస్తున్నా రమేశ్ గౌడ్ నీ పలువురు గ్రామ పెద్దలు అభినందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ అద్యక్షులు ఎక్కలదేవి శ్రీశైలం యాదవ్ , గ్రామ పెద్దలు, మాజీ సర్పంచ్ యెక్కలదేవి చేంద్రం యాదవ్ ,దబ్బేట యాదగిరి, బిఆర్ఎస్ యువ నాయకులు భక్కొల్ల చరణ్, కుక్కలా రాజు, చిర్లా సత్యనారాయణ,చిర్ల నర్సింలు,గంపల చెంద్రం,బాల్‌లింగం,భక్కొల్లరాజు,గంపల అజయ్,పాల్గొన్నారు.

# మంగంపేటలో అంగరంగ వైభవంగా సీతారాముల రథోత్సవం

**సీతారాముల రథోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న జిన్నారం మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్ వైస్ ఎంపీపీ గంగు రమేష్**



**జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్:**సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం మంగంపేట గ్రామంలో అంగరంగ వైభవంగా జరుపుకుంటున్న సీతారాముల రథోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిన్నారం మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్ వైస్ ఎంపీపీ గంగు రమేష్ పాల్గొన్నారు. భక్తిశ్రద్ధలతో గ్రామ ప్రజలందరూ ఏకమై కన్నుల పండుగ ఏర్పాటు చేసిన రథోత్సవ కార్యక్రమం అభినందనీయమని మాజీ ఎంపీపీ తెలిపారు. ఆలయ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్.వైస్ ఎంపీపీ గంగు రమేష్ గార్లకు ఘనంగా సన్మానించడం జరిగింది.ఆ సీతారాముల కృపా కటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని రాబోయే రోజుల్లో మరింత ఉన్నత పదవిలో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు వార్డు సభ్యులు నాయకులు యువకులు మంగంపేట గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# బాల కార్మికుడిని పనిలో పెట్టుకున్న ..

## టిసిసి తోట కోల్డ్ సెల్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ పై చర్యలు చేపట్టాలి..

**మనోహరబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :** మనోహరబాద్ మండలంలోని ముప్పిరెడ్డిపల్లి పారిశ్రామిక ప్రాంతంలోని టిసిసి తోట కోల్డ్ సెల్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమలో గాయపడిన కార్మికుడి ఇంటికి వెళ్ళి కార్మికుడిని పరామర్శించిన మహేందర్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 19వ తేదీన పరిశ్రమలో విధులు కొనసాగిస్తున్న కార్మికుడికి ప్రమాదం జరిగి చేతి వేళ్ళు కోల్పోవడం జరిగిందని ప్రమాదం జరిగిన వెంటనే యజమాన్యం హుటా హుటిన కార్మికుడిని హాస్పిటల్ కు తరలించి మెరిగైన వైద్యం అందించకుండా హాస్పిటల్ యాజమాన్యంతో కుమ్మక్కై నామమాత్రంగా వైద్యం చేయించి బలవంతంగా డిశ్చార్జ్ చేయించి ఇంటికి తరలించడం జరిగిందని బాల కార్మికుడి అని తెలిసి కూడా పరిశ్రమలు పనిచేయించుకొన్న టి సీసీ తోట కోల్డ్ సెల్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమ యాజమాన్యం పనిచేస్తున్న లేబర్లకు కనీసం ఈఎఫ్, పిఎఫ్ కల్పించకుండా కార్మికులతో 12 గంటలు బాల కార్మికులతో పని చేయించుకుంటూన్న, కార్మికులను కంపెనీలలో పని చేరుస్తున్న కాంట్రాక్టర్లకు సరైన లైసెన్సులు కూడా లేకపోవడం కనీసం పరిశ్రమలకు సంబంధించిన అధికారులు తనిఖీలు లేకపోవడంతో ప్రతి రోజు ఏదో ఒక పరిశ్రమలో కార్మికులకు గాయాలై మరణించడం




జరుగుతున్న పట్టించుకోని అధికారులు, పరిశ్రమలు టీసీసీ తోట కోల్డ్ సేల్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమ సంస్థ పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.అలాగే అనుభవం లేకున్నా పరిశ్రమలో యంత్రం వద్ద పని చేయించి చేతి వేళ్ళు కోల్పోవడానికి కారణమైన యజమాన్యంపై జిల్లా లేబర్ అధికారులు చర్యలు తీసుకుని తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. వెంటనే యాజమాన్యం కార్మికుడికి మెరుగైన వైద్యాన్ని అందించి, కార్మికుడికి నష్ట పరిహారం అందించే విధంగా లేబర్ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు . కంపెనీలో జరిగిన ప్రమాదంపై డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ సంగారెడ్డి గారికి ఫిర్యాదు చేయడం జరుగుతుందని ఆయన



తెలిపారు. వెంటనే బాల కార్మికుల చేత పని చేయించిన టిసిసి తోట కోల్డ్ సేల్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమను సందర్శించి చైల్డ్ లేబర్ అధికారులు యజమాన్యం పై కేసులు నమోదు చేయాలని సీఐటీయూ నాయాకు లు మహేందర్ రెడ్డి డిమాండ్ చేశారు . లేనిపక్షంలో కంపెనీ ముందు పెద్ద ఎత్తున సిఐటియూ ఆధ్వర్యంలో కంపెనీ ముందు ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు

# ఘనంగా జైభీమ్. జై బాపు. జై సంవిధాన్ నినాదం



**మిరుదొడ్డి. ఏప్రిల్ 10 (వాస్తవ తెలంగాణ దినపత్రిక) :** కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం రోజున జై భీమ్ జై బాపు జై సంవిధాన్ నినాదంతో మిరుదొడ్డి మండల పరిదిలోని మల్లుపల్లి గ్రామం నుండి పెద్ద చెప్యాల అంబేద్కర్ విగ్రహం వరకు రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర కొనసాగించారు. జై భీమ్, జై బాపు, జై సంవిధన్ నినాదాలతో మండల కేంద్రం మారు మోగింది. ఈ పాదయాత్రలో మిరుదొడ్డి మండల కోఆర్డినేటర్ కోమటిరెడ్డి పద్మారెడ్డి, లిదుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి, ఆదేశాల మేరకు రాజ్యాంగ పరిరక్షణ అంబేద్కర్ ఆశయాలు మహాత్మా గాంధీ అహింస పద్ధతులను పాటిస్తూ గ్రామంలో వివరిస్తూ పాదయాత్ర దిగ్విజయంగా కొనసాగించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చెన్నై భూపాల్ గౌడ్, ఎండి జాహింగీర్,ప్రశాంత్, మహేందర్,పూడూరో మహేష్, రత్నాకర్ రెడ్డి,నాగరాజు, లింగుపల్లి భాస్కర్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, వివిధ గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలు పాల్గొన్నారు...

# కాంగ్రెస్ నేతలు బ్రిటీష్ వారి పిల్లలే..

## కంగనా రనౌత్ తీవ్ర వ్యాఖ్యలు



**పాకిస్తాన్ :**భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఎంపీ, నటి కంగనా రనౌత్ కాంగ్రెస్ పార్టీపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ నేతలు బ్రిటిష్ వారు వదిలి వెళ్లిన "పిల్లలు" అని, వారి పాలనలో దేశం అవినీతికి నిలయంగా మారిందని ఆమె ఆరోపించారు. అంతేకాకుండా కాంగ్రెస్‌కు పాకిస్తాన్‌తో సంబంధాలు ఉన్నాయని, ఆ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు దేశంలో ఉగ్రవాదం వ్యాప్తి చెందిందని కంగనా రనౌత్ సంచలన వ్యాఖ్యలు చేశారు.తాజాగా ఆమె ఒక సభలో మాట్లాడుతూ "2014కి ముందు దేశం అవినీతితో అట్టుడికింది. ప్రధాని మోదీ వచ్చాక అన్నీ మారాయి. తన బలమైన నిర్ణయాలతో దేశం పట్ల నిబద్ధతతో ఆయన దేశంపై నెలకొన్న మచ్చను తొలగించారు" అని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ బ్రిటిష్ వలసవాద వారసత్వాన్ని పుణికిపుచ్చుకుందని, గతంలో జరిగిన ఉగ్రవాద చర్యలకు ఆ పార్టీ కూడా బాధ్యత వహించాలని ఆమె ఆరోపించారు."కాంగ్రెస్‌కు పాకిస్తాన్‌తో సంబంధాలు ఉన్నాయి. ఆ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో దేశంలో అశాంతి, భయానక వాతావరణం ఉండేది" అని కంగనా రనౌత్ పేర్కొన్నారు. అంతేకాకుండా అటల్ బిహారీ వాజ్‌పేయి ప్రభుత్వం ఎంతో కష్టంతో పాలన సాగిస్తుంటే, కాంగ్రెస్ నేతలు పార్లమెంటుపై దాడికి కుట్ర చేశారని ఆమె ఆరోపించారు.

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను కూడా కంగనా రనౌత్ తప్పుబట్టారు. మహిళలకు నెలకు రూ. 8,000, ఏడాదికి రూ. 50,000 ఇస్తామని కాంగ్రెస్ నేతలు అబద్ధపు హామీలు ఇచ్చారని ఆమె విమర్శించారు.

ఇటీవల పార్లమెంటులో వక్ఫ్ సవరణ బిల్లు ప్రయోజనాలను కేంద్ర మంత్రి అమిత్ షా వివరిస్తుండగా, కాంగ్రెస్ పార్టీకి చెందిన నేతలు గొడవ చేసి సభా కార్యకలాపాలకు తీవ్ర అంతరాయం కలిగించారని కంగనా రనౌత్ తెలిపారు. ఈ చట్టం ప్రకారం, అన్ని రాష్ట్రాల వక్ఫ్ బోర్డులు వక్ఫ్ ఆస్తుల రికార్డులను డిజిటలైజ్ చేసి, వాటిని ఒకే పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుందని ఆమె వివరించారు. అంతేకాకుండా కొత్తగా నియమించబడిన వక్ఫ్ ట్రిబ్యునళ్ల ద్వారా భూ వివాదాలను పరిష్కరించడానికి ఒక కాలపరిమితితో కూడిన కమిటీలను ఏర్పాటు చేసుకునే అధికారం ఈ చట్టం కలిగిస్తుందని ఆమె వెల్లడించారు.మొత్తానికి బీజేపీ ఎంపీ కంగనా రనౌత్ కాంగ్రెస్ పార్టీపై చేసిన

ఈ తీవ్రమైన ఆరోపణలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. ఈ వ్యాఖ్యలపై కాంగ్రెస్ పార్టీ ఎలా స్పందిస్తుందో చూడాల్సి ఉంది.

# మాజీ సీఎం మనవరాలిని కాల్చిచంపారు



**బీహార్ :**బీహార్ మాజీ ముఖ్యమంత్రి , ప్రస్తుత కేంద్ర మంత్రి జీతన్ రామ్ మాంఝీ మనవరాలు దారుణ హత్యకు గురయ్యారు. 32 ఏళ్ల సుష్మా దేవిని ఆమె భర్త రమేష్ గృహ కలహాల కారణ ంగా కాల్చి చంపాడు. ఈ ఘటన బుధవారం మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో గయా జిల్లాలోని టెటువా గ్రామంలో జరిగింది.సుష్మా దేవికి రమేష్‌తో 14 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వారికి పిల్లలు కూడా ఉన్నారు. కొంతకాలంగా వారిద్దరి మధ్య మన స్పర్థలు ఉన్నట్లు తెలుస్తోంది. బుధవారం మధ్యా హ్నం రమేష్ సుష్మా ఇంటికి వచ్చి గొడవ పడ్డాడు. తీవ్ర వాగ్వాదం జరుగుతుండగా రమేష్ కోపోద్రిక్తుడై నాటు తుపాకీతో సుష్మాను కాల్చాడు. ఈ కాల్పుల్లో తీవ్రంగా గాయపడిన సుష్మా అక్కడికక్కడే మృతి చెందింది.సుష్మా తన పిల్లలను తీసుకొని భర్తకు దూరంగా తన సోదరి పూనం కుమారితో కలిసి నివసిస్తోంది. ఘటన జరిగిన సమయంలో పూనం కూడా ఇంట్లోనే ఉంది. తుపాకీ శబ్దం విన్న వెంటనే పిల్లలు భయంతో కేకలు వేశారు. అనంతరం పూనం వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.నిందితుడు రమేష్ కాల్పులు జరిపిన వెంటనే అక్కడి నుంచి పరారయ్యాడు. అతడిని పట్టుకునేందుకు గయా పోలీసులు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు. నిందితుడి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని ఎస్ఎస్పి ఆనంద్ కుమార్ తెలిపారు. తన సోద రిని చంపిన రమేష్‌కు కఠినమైన శిక్ష పడాలని, అతనికి మరణశిక్ష విధించాలని పూనం డిమాండ్ చేసింది.సుష్మా దేవి గ్రామ అభివృద్ధి కార్యకర్త (వికాస్ మిత్ర)గా పనిచేస్తుండగా రమేష్ ట్రక్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. దంప తుల మధ్య నెలకొన్న వివాదాలను పరిష్క రించేందుకు పూనం అక్కడికి వచ్చిందని సమాచారం. ప్రస్తుతం కేంద్ర సూక్ష్మ, చిన్న , మధ్య తరహా పరిశ్రమల (ఎంఎస్ఎంఈ) శాఖ మంత్రిగా ఉన్న జీతన్ స్పందించలేదు.

# ఎక్కడున్నావు కాకాణి.. జల్లెడ పడుతున్న పోలీసులు

**పొదలకూరు :**వైసీపీ నేత, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి కోసం పోలీసు వేట మొదలైంది. నెల్లూరు జిల్లా పొదలకూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని క్వార్జ్ మైనింగ్ కేసులో ఆయనకు ముందస్తు బెయిల్ ఇచ్చేందుకు హైకోర్టు నిరాకరించడంతో కాకాణి అరెస్టుకు మార్గం సుగమమైందని అంటున్నారు. అక్రమ మైనింగుతోపాటు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులో విచారణకు రమ్మంటూ కాకాణికి ఇప్పటికే పోలీసులు నోటీసులు జారీ చేశారు. అయితే ఆయన విచారణకు సహకరించకుండా తప్పించుకు తిరుగుతున్నారు. ముందస్తు బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయించారు. అక్కడా కాకాణికి ఎదురుదెబ్బ తగలడంతో ఇప్పుడు ఏం జరుగుతుందోనని వైసీపీ టెన్షన్ పడుతోంది.వైసీపీ ప్రభుత్వ హయాంలో వ్యవసాయ శాఖ మంత్రిగా పనిచేసిన కాకాణి నాలుగుసార్లు సర్వేపల్లి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. గత ఎన్నికల్లో ఓటమి చెందిన ఆయనపై తీవ్ర అవినీతి ఆరోపణలు వ్యక్తమయ్యాయి. ప్రధానంగా పొదలకూరు మండలంలో అక్రమ మైనింగు ద్వారా కోట్ల రూపాయలు కొల్లగొట్టారని ప్రభుత్వం ఆరోపిస్తోంది. దీనిపై ఈ ఏడాది ఫిబ్రవరి 16న కేసు నమోదు చేసింది. తనపై కేసు నమోదు చేయడాన్ని తొలుత తేలిగ్గా తీసుకున్న కాకాణి, దమ్ముంటే



అరెస్టు చేయాల్సిందిగా పోలీసులకు సవాల్ విసిరారు. అయితే కాకాణిని పక్కాగా బుక్ చేసేందుకు ప్రణాళిక రచించిన పోలీసులు కీలక ఆధారాలు సేకరించి విచారణకు పిలిచారు. తనకు వ్యతిరేకంగా సాక్ష్యాలు ఉన్నాయని తెలుసుకున్న కాకాణి అరెస్టు భయంతో అండర్ గ్రౌండుకు వెళ్లిపోయారు.మరో వైపు కాకాణి కోసం పోలీసులు నెల్లూరు, హైదరాబాదులో వెతకడం ప్రారంభించారు. దీంతో ఆయన ముందస్తు బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయించారు. ఇన్నాళ్లు కోర్టు బెయిల్ మంజూరు చేస్తుందని వైసీపీ శ్రేణులు ఆశించాయి. అయితే కోర్టు నుంచి ప్రతికూల తీర్పు వెలువడటంతో కాకాణికి చిక్కులు తప్పవనే టాక్ వినిపిస్తోంది. ముందస్తు బెయిల్ పిటిషన్ పెండింగులో ఉందనే కారణంగా కాకాణిపై చర్యలు తీసుకోకుండా పోలీసులను నిలువరించలేమని స్పష్టం చేయడంతో మాజీ మంత్రి అరెస్టుకు లైన్ క్లియర్ చేసినట్లైందని అంటున్నారు. ఎఫ్ఐఆర్, ఇతర రికార్డులను పరిశీలిస్తే కాకాణి పాత్ర ఉన్నట్లు ప్రాథమికంగా స్పష్టమవుతోందని కోర్టు అభిప్రాయపడింది. ఈ మొత్తం వ్యవహారంపై లోతైన, సమగ్ర విచారణ చేపట్టాల్సిన అవసరం ఉందని న్యాయమూర్తులు వ్యాఖ్యానించడంతో కాకాణి అన్నివిధాలా చిక్కుకున్నట్లే అంటున్నారు.

ఇక కోర్టు నుంచి గ్రీన్ సిగ్నల్ లభించడంతో పోలీసులు రంగంలోకి దిగారు. కాకాణి కోసం గాలింపు మొదలుపెట్టారు. నెల్లూరు వైసీపీలో కాకాణి కీలక నేతగా చెలామణి అవుతున్నారు. మరోవైపు ఆయన రాజకీయ ప్రత్యర్థి సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి గత ప్రభుత్వంలో చోటుచేసుకున్న అవినీతి అక్రమాలపై చర్యలకు ప్రభుత్వంపై తీవ్ర ఒత్తిడి చేస్తున్నారు. ఈ పరిస్థితుల్లో కాకాణిపై చర్యలకు పోలీసులు పకడ్బందీగా వ్యూహరచన చేశారంటున్నారు.

# చెప్పినట్లు జీతం ఇవ్వాలన్న మనమ్మాయి మీద యాసిడ్ దాడి

**వైఎస్సార్ జిల్లా:**అరబ్ షేకుల దారుణాలు అప్పుడప్పుడు బయటకు వస్తుంటాయి. అరబ్ దేశాల్లో చట్టాలు చాలా కఠినంగా ఉంటాయని చెప్పినా.. ఆ దేశాలకు పని కోసం వెళ్లే వారిపై దాష్టీకాల్ని ప్రదర్శించే ఆ దేశస్తులకు మాత్రం శిక్షలు పడవా? అన్న రీతిలో కొన్ని ఉదంతాలు వెలుగు చూస్తుంటాయి. తాజాగా ఆ కోవలోకే వస్తుంది కువైట్ లో తెలుగు మహిళకు ఎదురైన దారుణ అనుభవం. చెప్పిన జీతం ఇవ్వాలన్న దానికి యాసిడ్ దాడికి పాల్పడటమే కాదు.. పిచ్చిదన్న ముద్ర వేసి పిచ్చి ఆసుపత్రిలో చేర్చిన వైనం బయటకు వచ్చింది.ఆసుపత్రి సిబ్బంది ఫోన్ ద్వారా బాధితురాలి కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వటంతో ఈ దారుణం వెలుగు చూసింది. అసలేం జరిగిందంటే..కాకినాడ జిల్లా పొన్నాడకు చెందిన లక్ష్మి భర్త మరణించారు. దీంతో ఉపాధి కోసం రెండు నెలల క్రితం వైఎస్సార్ జిల్లాకు చెందిన ఒక



ఏజెంట్ ద్వారా కువైట్ కు వెళ్లారు. అక్కడ ఇంట్లో పని చేస్తే నెలకు 150 దీనార్లు వేతనంగా ఇస్తామన్న ఒప్పందం జరిగింది. ఉద్యోగంలో చేరిన తర్వాత యజమానులు కేవలం 100 దీనార్లు ఇవ్వటంతో లక్ష్మి వారిని ప్రశ్నించింది. దీంతో వారు ఆగ్రహంతో ఊగిపోతు ఆమెపై యాసిడ్ పోశారు. అనంతరం పిచ్చాసుపత్రిలో చేర్చారు. ఈ దారుణం జరిగి దాదాపు పది రోజులు అవుతోంది. యాసిడ్ దాడి నేపథ్యంలో ఇప్పుడి

# ఇప్పుడు జోగి రమేశ్ నెంబర్.. ఏం చేస్తారో



**అమరావతి :**వైసీపీ నేతల వరుస అరెస్టుల నేపథ్యంలో ఇప్పుడు మాజీ మంత్రి జోగి రమేశ్ నెంబర్ వచ్చిందా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఇంటిపై దాడికి వెళ్లారనే ఆరోపణలతో పోలీసు కేసు ఎదుర్కొంటున్న జోగిని విచారణకు రమ్మంటూ సీఐడీ పోలీసులు తాజాగా నోటీసులు జారీ చేశారు. ప్రస్తుతం ఈ కేసులో జోగి ముందస్తు బెయిల్ పై బయట ఉన్నారు. అయితే విచారణ అనంతరం జోగిపై సీఐడీ ఎలాంటి యక్షన్ తీసుకుంటుందనేది ఉత్కంఠ రేపుతోంది.వైసీపీ అధికారంలో ఉండగా, అప్పటి ప్రతిపక్ష నేత, ప్రస్తుత సీఎం చంద్రబాబు ఇంటిపై దాడికి ప్రయత్నించారని మాజీ మంత్రి జోగి రమేశ్ పై కేసు నమోదైంది. ఎన్ఎస్జీ సెక్యూరిటీ ఉన్న చంద్రబాబుపై దాడికి యత్నించడంపై అప్పట్లోనే సీఆర్పీఎఫ్ పోలీసులు ఫిర్యాదు చేశారు. అయితే వైసీపీ ప్రభుత్వం ఆ ఫిర్యాదును తేలిగ్గా తీసుకోవడంతో జోగి రమేశ్ పెద్దగా ఇబ్బందులు ఎదుర్కోలేదు. ఈ సంఘటన తర్వాతే ఆయనకు మంత్రి పదవి దక్కింది. దాంతో జోగిపై పోలీసులు ఎటువంటి చర్యలు తీసుకోలేకపోయారు.ఇక గత ఏడాది కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ కేసును సీరియస్ గా తీసుకున్నారు. విచారణను సీఐడీకి అప్పగించారు. దీంతో మాజీ మంత్రి జోగికి కష్టాలు మొదలయ్యాయి. అదేసమయంలో అరెస్టు భయంతో అప్పట్లో అండర్ గ్రౌండుకి వెళ్లిన జోగి రమేశ్ స్థానిక కోర్టు నుంచి సుప్రీంకోర్టు వరకు బెయిల్ కోసం ప్రయత్నించారు. అన్ని స్థాయిల్లోనూ ఆయనకు ఎదురుదెబ్బ తగలగా, సుప్రీంకోర్టు మాత్రం అరెస్టు నుంచి రక్షణ కల్పించింది. విచారణకు సహకరించమంటూ ఆదేశాలిచ్చింది. ఇప్పటికే పలుమార్లు సీఐడీ విచారణ ఎదుర్కొన్న జోగి రమేశ్ కు కొన్నాళ్లు గ్యాప్ ఇచ్చారు. ఆకస్మాత్తుగా మళ్లీ రమ్మంటూ నోటీసులు జారీ చేయడంతో ఆసక్తికర చర్చ జరుగుతోంది.

గత ప్రభుత్వంలో నోటి దురుసుతో వ్యవహరించిన నేతల్లో జోగి రమేశ్ పేరు కూడా మంత్రి నారా లోకేశ్ రెడ్ బుక్ లో రాశారంటున్నారు. దీంతో ఆయనపై కూటమి ప్రభుత్వం రాగానే ఫోకస్ చేశారు. ముందుగా అగ్రిగోల్డ్ ల్యాండ్ స్కాంలో జోగి కుమారుడిని అరెస్టు చేశారు. ఈ విషయంపై బాగా కుంగిపోయిన జోగి రమేశ్ టీడీపీతో సత్సంబంధాలకు ప్రయత్నించారు. ఆ పార్టీ చేరేందుకు కూడా ప్రయత్నించారని ప్రచారం జరిగింది. అయితే

ఆయన రాకను టీడీపీలోని అన్ని స్థాయిల్లో వ్యతిరేకించడంతో వైసీపీలో ఉండిపోవాల్సివచ్చిందని అంటున్నారు. జోగిని తీవ్ర ంగా వ్యతిరేకిస్తున్న ప్రభుత్వం ఆయ నను అరెస్టు చేయి ంచేందుకు పావులు కదుపుతోందని ప్రచారం జరుగుతోంది.

# ఇండిగో అదరగొట్టేసింది.. ప్రపంచంలోనే అత్యంత విలువైన ఎయిర్ లైన్స్

**ఇండిగో :**విమానయాన రంగంలో దేశీయంగా తిరుగులేని అధిక్యతను ప్రదర్శించే ఇండిగో సంస్థ బుధవారం ఆసక్తికర స్థానానికి చేరుకుంది. కొద్దిసేపు మాత్రమే అయినా.. మార్కెట్ విలువ ప్రకారంగా ప్రపంచంలోనే అత్యంత విలువైన ఎయిర్ లైన్స్ గా అవతరించింది. నెంబరు వన్ స్థానంలో నిలిచింది. అయితే.. షేర్ ధర ఆధారంగా నిర్ణయించే ఈ స్థానంలో కాసేపు ఉన్న ఇండిగో తర్వాత రెండో స్థానానికి పరిమితమైంది. దీంతో.. ప్రపంచంలో అత్యంత మార్కెట్ విలువ ఉన్న విమానయాన సంస్థగా ఇండిగో రెండు స్థానంలో నిలిచింది.
ఇండిగో బ్రాండ్ మీద కార్యకలాపాల్ని నిర్వహించే ఇంటర్ గ్లోబ్ ఏవియేషన్ షేరు ధర బుధవారం మధ్యాహ్నం రూ.5265కు చేరుకుంది. దీంతో.. ఈ సంస్థ మార్కెట్ విలువ 23.24 బిలియన్లకు చేరింది. మన రూపాయిల్లో చెప్పాలంటే రూ. 2,01,514 కోట్లు. అదే సమయంలో అమెరికా విమానయాన సంస్థ డెల్టా మార్కెట్ విలువ రూ.2,00,994 కోట్లు మాత్రమే.




అంటే.. డెల్టా కంటే ఇండిగో అధిక్యంలో నిలిచింది. దీంతో.. మార్కెట్ విలువ ఆధారంగా టాప్ వన్ స్థానానికి ఇండిగో చేరింది.అయితే.. ట్రేడింగ్ ముగిసే సమయానికి ఇండిగో షేరు రూ.5194కు తగ్గటంతో మార్కెట్ విలువ మళ్లీ తగ్గింది. దీంతో.. ఇండిగో మార్కెట్ విలువ రూ.2,00,698 కోట్లుగా నిలిచింది.దీంతో.. రెండో స్థానానికి పరిమితం కావాల్సి వచ్చింది. అయితే.. ప్రపంచ విమానయాన సంస్థల్లో మార్కెట్ విలువ ఆధారంగా రెండో స్థానంలో నిలిచింది ఇండిగో. ప్రపంచంలో టాప్ 10 విమానయాన సంస్థ స్థానాన్ని సొంతం చేసుకున్న ఏకైక భారతీయ ఎయిర్ లైన్స్ ఇండిగో కావటం విశేషం.అమెరికాకు చెందిన డెల్టా ఎయిర్ లైన్స్ తన కార్యకలాపాల్ని 1929లో ప్రారంభిస్తే.. ఇండిగో ప్రయాణం 2006లో మొదలైంది.ఆరేళ్ల క్రితం డెల్టా మార్కెట్ విలువ 36.67 బిలియన్ డాలర్లు కాగా.. ఇండిగో మార్కెట్ విలువ కేవలం 7.72 బిలియన్ డాలర్లే. అయితే.. చాలా వేగంగా ముందుకు వెళుతోంది. ఇండిగో వద్ద ప్రస్తుతం 437 విమానాలు ఉండగా.. వారానికి ఈ సంస్థ 15,768 సర్వీసుల్ని నడుపుతోంది. 982 విమానాలు ఉన్న డెల్టా ప్రస్తుతం వారానికి 35,114 సర్వీసుల్ని నడుపుతోంది.

# ఎడారిలో తప్పిపోయిన కుటుంబం..
## రేడియేటర్ నీటితో నిలిచిన ప్రాణాలు

**అరేబియా :**ఎడారి ప్రయాణం ఎంత ప్రమాదకరమో చెప్పడానికి ఈ సంఘటనే నిదర్శ నం. సౌదీ అరేబియాలో ఒక కుటుంబం ఏకంగా నీళ్లు, ఆహారం లేకుండా కొన్ని రోజులు ఎడారిలో చిక్కుకుపోయింది. ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని వారు ఎలా బతికారో తెలిస్తే మీరు ఆశ్చర్యపోతారు. దాహం వేస్తే కారులోని రేడియేటర్ నీళ్లు తాగారు, ఆకలికి మొక్కల ఆకులు తిన్నారు.రియాద్‌కు దాదాపు 239 కిలోమీటర్ల దూరంలో ఉన్న హల్బాన్ ఎడారిలో తప్పిపోయిన ఒక సౌదీ కుటుంబం కొన్ని రోజుల పాటు నీళ్లు, ఆహారం లేకుండా ప్రాణా లతో పోరాడింది. చివరికి ఒక రక్షణా బృందం వారిని సురక్షితంగా కాపాడింది. వివరాల్లోకి వెళితే.. సౌదీకి చెందిన ఒక కుటుంబం ఎడా రిలో చిక్కుకుపోయింది. వారికి ఆహారం లేదు, తాగడానికి నీరు లేదు. సహాయం కోసం ఎదురు చూస్తూ వారు చాలా కష్టమైన పరిస్థి తులను ఎదుర్కొన్నారు. వారి దాహాన్ని తీర్చు కోవడానికి కారులోని రేడియేట ర్ నీటిని తా గారు. ఆకలిని కొంతవరకు తగ్గించుకోవడానికి మొక్కల ఆకులను తిన్నారు.ఈ రక్షణా చర్యను ఎన్‌జాద్ అనే సౌదీ



లాభాపేక్షలేని సంస్థ చేపట్టింది. ఈ సంస్థ ఎడారి ప్రాంతాల్లో తప్పిపోయిన వ్యక్తులను గుర్తించడంలో ప్రత్యేక నైపుణ్యం కలిగి ఉంది. ఎన్‌జాద్ 40 బృందా లను ఏర్పాటు చేసి, అధునాతన డ్రోన్‌లు, డిజిటల్ మ్యాపింగ్ టూల్స్‌ను ఉపయోగించి గాలింపు చర్యలు చేపట్టింది.రెండు రోజుల పాటు విస్తారమైన ఎడారి ప్రాంతాన్ని నిరం తరంగా గాలించిన తర్వాత, ఒక డ్రోన్ కుటుం బానికి సంబ ంధించిన దృశ్యాలను గుర్తిం చడంతో పురోగతి లభించింది. వారి స్థానం త్వరగా నిర్ధారించారు. దీంతో వారిని సురక్షి తంగా రక్షించగలిగారు. ఈ సంఘటన వారి ప్రాణా లను అరచేతిలో పెట్టుకుని గడిపిన భయానక తెలియజేస్తోంది.

# వంశీ ఇప్పట్లో బయటకు రారేమో



**విజయవాడ :**వైసీపీ నేత కం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ టైం ఏ మాత్రం బాగోలేదు. ఆయన చేస్తున్న ప్రయత్నాలకు ఎదురుదెబ్బ తగులుతోంది. తాజాగా ఆయనకు కోర్టు నుంచి షాక్ ఎదురైంది. ఎమ్మెల్యేగా ఉన్న వేళలో చట్టవ్యతిరేకంగా బెదిరింపులకు పాల్పడి వారి ఆస్తుల్ని లాక్కున్నట్లుగా ఉన్న ఆరోపణల నేపథ్యంలో.. తనకు ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని వల్లభనేని వంశీ కోరారు.అయితే.. ఈ తరహా కేసులలో ముందస్తు బెయిల్ ఇచ్చే విచక్షణాధికారాన్ని తాను వినియోగించలేనని పేర్కొన్నారు విజయవాడ 12వ అదనపు జిల్లా జడ్జి రిజెక్టు చేశారు. ఇంతకూ వంశీ మీద ఉన్న కేసు ఏమిటంటే.. గత ప్రభుత్వంలో వంశీ ఎమ్మెల్యేగా ఉండేవారు. ఆ సమయంలో ఒక భూవివాదాన్ని పరిష్కరిస్తానని తమను పిలిచి.. తన బినామీ పేర్ల మీద ఆ భూమల్ని రాయించుకున్నట్లుగా ఆరోపించారు.విజయవాడకు చెందిన హైకోర్టు న్యాయవాది సుంకర క్రిష్ణమూర్తి.. తనకు ఎదురైన చేదు అనుభవంపై పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఈ వ్యవహారంలో వల్లభనేని వంశీని ఏ1గా చేరుస్తూ గన్నవరం పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో తనకు ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ వంశీ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం.. ఈ కేసులో ముందస్తు బెయిల్ తాను జారీ చేయలేనని స్పష్టం చేస్తూ.. వంశీ పిటిషన్ ను డిస్మిస్ చేశారు.ఈ కేసులో వంశీకి ఎలాంటి సంబంధం లేదని.. అయినా కేసు నమోదు చేశారని.. కేసును కొట్టేయాలంటూ వంశీ తరపు లాయర్ బలమైన వాదనల్ని వినిపించారు. అయితే.. దీనిపై పిటిషనర్ తరఫు లాయర్ తన వాదనను వినిపిస్తూ..వంశీ తన అనుచరులనుపెట్టి బినామీ పేర్లతో సేల్ డీడ్ రాయించుకున్నారన్నారు. ఈ అంశంపై మరిన్ని వివరాలు బయటకు రావాలంటే ఆయన్ను కస్టడీకి తీసుకొని విచారించాల్సి ఉందని వాదనలు వినిపించారు. ముందస్తుబెయిల్ ఇవ్వాల్సిన అవసరం లేదని కోరారు. ఈ నేపథ్యంలో పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనల్ని పరిగణలోకి తీసుకున్న న్యాయమూర్తి.. వంశీకి ముందస్తు బెయిల్ ఇవ్వటం కుదరదని తేల్చేశారు.

# వైఎస్ భారతిని తిట్టిన కేసులో చేబ్రోలు కిరణ్ అరెస్ట్
## గతంలో రోజాను ఏమన్నాడో తెలుసా



**గుంటూరు:**ఏపీలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సతీమణి వైఎస్ భారతిపై తీవ్ర వ్యాఖ్యలు చేసిన కేసులో టీడీపీ కార్యకర్త చేబ్రోలు కిరణ్ కు చుక్కలు కనిపిస్తున్నాయి. భారతిని ఉద్దేశించి చేబ్రోలు కిరణ్ ఓ యూట్యూబ్ ఛానల్ ఇంటర్వ్యూలో చేసిన వ్యాఖ్యలపై రాష్ట్రంలో తీవ్ర దుమారం రేగుతున్న నేపథ్యంలో టీడీపీ నష్ట నివారణ చర్యలకు దిగింది. టీడీపీ అధిష్టానం నుంచి వచ్చిన ఆదేశాలతో రంగంలోకి దిగిన గుంటూరు పోలీసులు చేబ్రోలు కిరణ్ ను అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నారు.టీడీపీ కార్యకర్త అయిన చేబ్రోలు కిరణ్ వైఎస్ భారతిని కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డికి లింక్ చేస్తూ చేసిన విమర్శలు రాజకీయ వర్గాల్లో తీవ్ర కలకలం రేపాయి. ఎక్స్ లో ఈ విమర్శల్ని ఆయన సొంత పార్టీ టీడీపీ నేతలే తీవ్రంగా తప్పుపడుతూ పోస్టులు పెడుతున్నారు. ఇదే క్రమంలో ఇవాళ సీరియస్ గా స్పందించిన టీడీపీ అధిష్టానం చేబ్రోలు కిరణ్ పై చర్యలు తీసుకోవాలని పోలీసుల్ని ఆదేశించింది. దీంతో గుంటూరు పోలీసులు ఇవాళ అతన్ని అదుపులోకి తీసుకున్నారు.అయితే చేబ్రోలు కిరణ్ గతంలో వైసీపీ మాజీ మంత్రి ఆర్కే రోజాపైనా తీవ్ర విమర్శలు చేశారు. ఛాంపియన్స్ ట్రోఫీ సందర్భంగా మరో యూట్యూబ్ ఛానల్ తో మాట్లాడుతూ రోజాను ఫైనల్ గురించి మాట్లాడొద్దని కోరాడు. ఆమె నోరు విప్పితే ఫైనల్లో ఇండియా ఓడిపోతు ందన్నాడు. అంతే కాదు రోజా ఐరన్ లెగ్ అని, ఆమె కుంభమేళాకు వెళ్తే అక్కడ భక్తులు తొక్కిసలాట జరిగి చనిపోయారంటూ వ్యాఖ్యలు చేశాడు. దీన్ని కొందరు సోషల్ మీడియాలో షేర్ చేశారు.చేబ్రోలు కిరణ్ గుంటూరు టీడీపీ ఆఫీసులో టీబాయ్ గా పనిచేసినట్లు తెలుస్తోంది. ఇతను టీడీపీ పెద్దల మెప్పు కోసం ఇలాంటి వ్యాఖ్యలు చేస్తుంటాడని సమాచారం. అయితే ఈసారి మాత్రం వైఎస్ భారతిపై చేసిన వ్యాఖ్యలు సభ్యసమాజం తలది ంచుకునేలా ఉండటంతో స్వయంగా సొ ంత పార్టీ టీడీపీ స్పందించి చర్యలు తీసు కోవాల్సిన పరిస్థితి ఎదురైంది. దీంతో అతను సారీ చెప్తూ వీడియో విడుదల చేశాడు. అయినా ఈ వ్యవహారంలో టీడీపీ ఆత్మరక్షణలో పడుతోంది.

# ఒకటికి రెండు ఇచ్చేలా అమెరికాకు చైనా ఆన్సర్


**అమెరికా:**ఇద్దరు మొండోళ్ల మధ్య పోరు మొదలైతే ఎలా ఉంటుంది? అదేదో వ్యక్తుల మధ్య అయితే అదో లెక్క. అందుకు భిన్నంగా రెండు మొండి దేశాల మధ్య మొదలైన వాణిజ్య జగడం ఇప్పుడు అనూహ్య పరిణామాలను తెర మీదకు తీసుకొస్తోంది. ప్రపంచ దేశాల మీద ప్రతీకార సుంకాల్ని వేస్తామని ట్రంప్ ప్రకటించటం.. ఆ వెంటనే ప్రపంచ దేశాలు అగ్రరాజ్యాన్ని ప్రసన్నం చేసుకోవటానికి ప్రయత్నిస్తున్న వేళ.. చైనా మాత్రం అందుకు భిన్నంగా తగ్గేదేలే.. అన్నట్లుగా రియాక్టు అవుతోంది.తన నిర్ణయానికి ప్రపంచ దేశాలన్ని దెబ్బకు లైన్లోకి వచ్చిన వేళ.. అందుకు భిన్నంగా చైనా మాత్రం సై అంటే డబుల్ సై అన్న రీతిలో రియాక్టు అవుతున్న వైనం ఇప్పుడు అందరి చూపు ఈ రెండు దేశాల మీద పడేలా చేసింది. తొలుత చైనా మీద 20 శాతం సుంకాల్ని ట్రంప్ విధించారు.ఆ తర్వాత దానిని 34 శాతానికి పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. దీంతో చైనా మీద సుంకం 54 శాతానికి పెరిగినట్లైంది.దీనికి ప్రతీకారంగా అమెరికా మీద 34 శాతం సుంకాల్ని చైనా ప్రకటించింది. ఈ నిర్ణయంపై ట్రంప్ అగ్గి మీద గుగ్గిలంలా మారారు. చైనా తగ్గకపోతే విపరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ట్రంప్ హెచ్చరించారు. అయినా.. అందుకే పెద్దగా రియాక్టు కాని చైనా మీద అదనంగా 50 శాతం సుంకాలు విధిస్తామని వార్నింగ్ ఇచ్చారు.అయినా.. చైనా పట్టించుకోలేదు దీంతో బుధవారం మరో యాభై శాతం కలిపి మొత్తం సుంకాల్ని 104



శాతానికి పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు.ట్రంప్ తీసుకున్న నిర్ణయంపై చైనా తీవ్రంగా రియాక్టు అయ్యింది. తాము తక్కువ తినలేదన్నట్లుగా అమెరికా పై 50 శాతం ప్రతీకార సుంకాల్ని బాదేసింది. దీంతో గతంలో ఆ దేశం విధించిన 34 శాతానికి 50 శాతం అదనంగా చేరటంతో మొత్తం 84 శాతం సుంకం విధించినట్లైంది. దీనిపై తీవ్ర ఆగ్రహాన్ని ప్రదర్శించిన ట్రంప్.. చైనాపై 125 శాతం సుంకాన్ని పెంచేస్తూ బుధవారం సాయంత్రం నిర్ణయాన్ని ప్రకటించింది. తమ నిర్ణయం గురువారం నుంచి అమల్లోకి వస్తుందని చెప్పింది. ట్రంప్ తీసుకున్న ఈ నిర్ణయంపై చైనా స్పందిస్తూ.. ప్రపంచ వాణిజ్య సంస్థలో తాము కేసు వేయనున్నట్లుగా ప్రకటించింది. మిగిలిన దేశాలకు భిన్నంగా ట్రంప్ తీరుపై పోరాడుతున్న చైనా తీరు ఇప్పుడు ఆకర్షిస్తోంది.ట్రంప్ ప్రకటించిన 125 శాతం సుంకం షాక్ నేపథ్యంలో స్పందించిన చైనా.. ఆ నిర్ణయాలు తమనేమీ చేయలేవన్నట్లుగా ఉండటం గమనార్హం. అమెరికా సుంకాలపై చైనా ప్రధాని లీ కియాంగ్ రియాక్టు అయ్యారు. ప్రతికూల పరిస్థితుల్ని ఎదుర్కొని.. తగిన విధంగా బదులు ఇచ్చేందుకు తమ వద్ద విధానపరంగా అన్ని ఆయుధాలు ఉన్నట్లుగా పేర్కొన్నారు. సుంకాల పేరుతో అమెరికా బ్లాక్ మయిల్ కు పాల్పడుతోందని.. దీనిపై తాము చివరి వరకు పోరాడతామని స్పష్టం చేశారు.ఎలాంటి అనిశ్చితులైనా తట్టుకునేలా తమ ఆర్థిక విధానాల్ని రూపొందించామన్న ఆయన.. “వాణిజ్య భాగస్వాములందరి పైనా ట్రంప్ తీసుకుంటున్న ఇలాంటి నిర్ణయాలు.. అమెరికా ఏకపక్ష ధోరణికి నిదర్శనం. ఆర్థికపరంగా బలవంతపు చర్యలకు అడ్డం పడుతున్నాయి. మేం దీనికి ప్రతిస్పందిస్తాం. సొంత ప్రయోజనాలు మాత్రమే కాదు అంతర్జాతీయ వాణిజ్య నిబంధనలకు కాపాడేందుకు పోరు చేస్తాం” అని స్పష్టం చేశారు.అంతేకాదు.. సుంకాలపై చర్చలకు తమకు ఎలాంటి ఆసక్తి లేదని తేల్చేసిన చైనా.. ఒకవేళ అమెరికా తమతో చర్చల కోసం ముందుకు వస్తే.. సమానత్వ ప్రాతిపదికన అప్పుడు ఆలోచిస్తామంటూ చైనా విదేశాంగశాఖ అధికార ప్రతినిధి చేసిన వ్యాఖ్యలు.. ట్రంప్ కానీ తెలిస్తే మరో పాతిక శాతం సుంకాన్ని చైనా మీద వేసినా ఆశ్చర్యం లేదేమో. ఇదంతా ఒక ఎత్తు అయితే.. మిగిలిన దేశాల మాదిరి కాకుండా ట్రంప్ మొండికి తీసిపోనట్లుగా చేసిందని చెప్పాలి.

# వైఎస్ భారతిపై నీచపు వ్యాఖ్యలు
## టీడీపీ కార్యకర్త అరెస్టుకు బాబు ఆదేశం





**గుంటూరు:**ఏపీలో గత ఐదేళ్లలో వైసీపీ సోషల్ మీడియా కార్యకర్తలు ఇంట్లో మహిళలపై కూడా దారుణ వ్యాఖ్యలు చేశారంటూ గగ్గోలు పెట్టిన కూటమి పార్టీలకు ఓ టీడీపీ కార్యకర్త షాకిచ్చాడు. గుంటూరుకు చెందిన చేబ్రోలు కిరణ్ అనే టీడీపీ కార్యకర్త వైసీపీ అధినేత వైఎస్ జగన్ సతీమణి వైఎస్ భారతిని ఉద్దేశించి తీవ్రమైన వ్యాఖ్యలు చేశాడు. ఓ యూట్యూబ్ ఛానల్ కు ఇచ్చిన ఇంటర్వ్యూలో అతను చేసిన వ్యాఖ్యలు తీవ్ర కలకలం రేపుతున్నాయి. దీనిపై చంద్రబాబు స్వయంగా రంగంలోకి దిగాల్సి వచ్చింది.వైఎస్ భారతి క్యారెక్టర్ ను తప్పుబట్టేలా చేబ్రోల్ కిరణ్ అనే ఉన్మాది చేసిన వ్యాఖ్యలు వైసీపీనే కాదు అన్ని పార్టీల్నీ కలవరపెట్టాయి. చేబ్రోలు కిరణ్ ఉన్మాద చర్యపై సోషల్ మీడియాలో నెటిజన్లు విరుచుకు పడుతున్నారు. ఇన్నాళ్లూ వైసీపీ కార్యకర్తలు అలా చేశారంటూ విమర్శలు చేసిన టీడీపీ ఇప్పుడు ఏమంటుందని ప్రశ్నిస్తున్నారు. ఈ సెగ టీడీపీ అధిష్టానాన్ని సైతం తాకింది. దీంతో సీఎం చంద్రబాబు స్పందించారు.
వైఎస్ భారతి పై అసభ్యకర వ్యాఖ్యలు చేసిన ఐటీడీపీ కార్యకర్త చేబ్రోలు కిరణ్ పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన టీడీపీ అధిష్టానం ...మహిళలపై ఇలాంటి వ్యాఖ్యలు చేసే వారిని ఉపేక్షించేది లేదని తేల్చిచెప్పేసింది. టీడీపీ అధినేత చంద్రబాబు ఆదేశాలతో కిరణ్ పై కేసు నమోదు చేసిన పోలీసులు.. కాసేపట్లో గంటూరులో అతన్ని అరెస్టు చేసేందుకు సిద్ధమవుతున్నారు. ఈ మేరకు ప్రభుత్వ పెద్దల నుంచి ఆదేశాలు వెళ్లినట్లు తెలుస్తోంది.ఈరోజు జరిగిన దానికి చేబ్రోలు కిరణ్ క్షమాపణ చెప్పాడు మరోవైపు చేబ్రోలు కిరణ్ తాజా పరిణామాలపై ఎక్స్ లో స్పందించాడు. తాను వైఎస్ బారతిపై చేసిన వ్యాఖ్యలకు సారీ చెపాడు. మరోసారి ఎలాంటి నని ప్రకటించాడు.

# ఎయిర్ ఇండియా ప్రయాణం.. టాయిలెట్‌కు వెళ్లడానికి కూడా టైం ఇవ్వరా ఏంటి




**ఢిల్లీ :**విమాన ప్రయాణం ఒక్కోసారి ఎన్నో వింత అనుభవాలను కలిగిస్తుంది. కొన్ని ఆహ్లాదకరంగా ఉంటే, మరికొన్ని షాకింగ్‌గా ఉంటాయి. తాజాగా ఎయిర్ ఇండియా విమానంలో జరిగిన ఒక దారుణమైన సంఘటన ప్రయాణికులందరినీ దిగ్భ్రాంతికి గురిచేసింది. ఢిల్లీ నుండి బ్యాంకాక్ వెళ్తున్న విమానంలో ఒక ప్రయాణికుడు తోటి ప్రయాణికుడిపై మూత్రం పోయడంతో కలకలం రేగింది. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం.ఏప్రిల్ 9, 2025 బుధవారం ఢిల్లీ నుండి బ్యాంకాక్ వెళ్తున్న ఎయిర్ ఇండియా విమానంలో ఒక అసహ్యకరమైన సంఘటన చోటు చేసుకుంది. ప్రయాణిస్తున్న సమయంలో ఒక వ్యక్తి తోటి ప్రయాణికుడిపై మూత్రం పోశాడని సమాచారం. ఈ విషయంపై ఎయిర్ ఇండియా డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ తెలియజేసింది.
ఈ ఘటనపై స్పందించిన పౌర విమానయాన శాఖ మంత్రి రామ్ మోహన్ నాయుడు ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకుంటున్నట్లు తెలిపారు. ఎయిర్‌లైన్‌తో మాట్లాడి, వివరాలను ధృవీకరించిన తర్వాత అవసరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.ఎయిర్ ఇండియా విమానం 2336లో జరిగిన ఈ సంఘటనపై అధికారిక ప్రకటన విడుదల చేసింది. ఎయిర్‌లైన్ ప్రకారం, ఒక ప్రయాణికుడు అనుచితంగా ప్రవర్తించినట్లు క్యాబిన్ సిబ్బందికి సమాచారం అందింది. ప్రోటోకాల్ ప్రకారం, ఈ విషయాన్ని సంబంధిత అధికారులకు నివేదించారు. బాధ్యత కలిగిన ప్రయాణికుడిని హెచ్చరించారని, బాధిత ప్రయాణికుడిని బ్యాంకాక్‌లోని అధికారులకు ఫిర్యాదు చేయమని సూచించినట్లు ఎయిర్ ఇండియా తెలిపింది.అయితే, ఈ సమయంలో సిబ్బంది స్పందన ఆశించిన స్థాయిలో లేదని నివేదికలు సూచిస్తున్నాయి. అవసరమైతే ఈ కేసును పరిశీలించడానికి ఒక స్వతంత్ర కమిటీని ఏర్పాటు చేస్తామని ఎయిర్ ఇండియా పేర్కొంది. నిర్దేశించిన స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్స్ తాము అనుసరించామని కూడా ఎయిర్ ఇండియా ధృవీకరించింది.

# వైసీపీకి బిగ్ షాక్.. తోపుదుర్తిపై కేసు నమోదు చేసిన పోలీసులు

**సత్యసాయి జిల్లా :**ఇటీవల సత్యసాయి జిల్లా రాప్తాడు నియోజకవర్గం లోని పాపిరెడ్డి పల్లి లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కురుబ లింగమయ్య కుటుంబాన్ని జగన్మోహన్ రెడ్డి పరామర్శించడానికి వచ్చిన క్రమంలో హెలిప్యాడ్ వద్ద చేసుకున్న తోపులాట, ఆపై జరిగిన రగడ తెలిసిందే. ఒక్కసారిగా వందలాది మంది కార్యకర్తలు హెలిప్యాడ్ వద్దకు వెళ్లేందుకు ప్రయత్నించటం వెనుక తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి కారణమయ్యారని పోలీసులు చెబుతున్నారు.తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి పైన రామగిరి పోలీస్ స్టేషన్లో కేసుఈ క్రమంలోనే ఆయన పైన రామగిరి పోలీస్ స్టేషన్లో కేసు నమోదయింది. జగన్ పర్యటన సందర్భంగా హెలిప్యాడ్ వద్ద చోటు చేసుకున్న తోపులాట ఘటనలో గాయపడిన కానిస్టేబుల్ నరేంద్ర కుమార్ ఇచ్చిన ఫిర్యాదుతో తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి పైన రామగిరి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశారు. హెలిప్యాడ్ వద్ద ఏర్పాటుచేసిన బారికేడ్లు సరిగ్గా లేవని పోలీసులు తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఆయన పట్టించుకోలేదని పోలీసులు చెబుతున్నారు.వైయస్ జగన్మోహన్ రెడ్డి వస్తున్న హెలిప్యాడ్ నిర్వహణ సరిగ్గా లేదని డిఎస్పి స్వయంగా మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి కి చెప్పినప్పటికీ, ఆయననే వైసిపి



కార్యకర్తలు అందరూ హెలిప్యాడ్ వద్దకు వెళ్లాలని చెప్పి పంపించారని, తోపులాట ఘటనకు ఆయన కారణమయ్యారని పోలీసులు అంటున్నారు. హెలిపాడ్ వద్ద డిఎస్పి తో ప్రకాష్ రెడ్డి ఈ క్రమంలోనే వాగ్వాదానికి దిగారని పోలీసులు పేర్కొన్నారు.వైసిపి కార్యకర్తలు బారికేడ్లను తోసుకొని లోపలికిప్రకాష్ రెడ్డి రెచ్చగొట్టడంతోనే వైయస్ జగన్ వచ్చినప్పుడు వైసిపి కార్యకర్తలు బారికేడ్లను తోసుకొని లోపలికి వెళ్ళినట్టు పోలీసులు చెబుతున్నారు. దీంతో వివిధ సెక్షన్ల కింద రామగిరి పోలీసులు వైసీపీ నేత మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి పైన కేసు నమోదు చేశారు.

# అల్పపీడనం ఏపీలోని ఈ జిల్లాలకు భారీ వర్ష హెచ్చరిక



**అమరావతి :**తెలుగు రాష్ట్రాల్లో భిన్నమైన వాతావరణ పరిస్థి తులు ఏర్పడ్డాయి. ఎండలు – అకాల వర్షాలతో పలు జిల్లాల్లో విచిత్రంగా మారింది. ఇదే సమయంలో వర్షాల పైన వాతావరణ శాఖ బిగ్ అలర్ట్ జారీ చేసింది. బంగాళాఖాతంలో ఏర్పడ్డ అల్పపీడనం కారణంగా ఏపీలోని పలు జిల్లాలో వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఇక, ఎండ తీవ్రత పెరుగుతోంది. తెలంగాణలో ఉష్ణోగ్ర తలు క్రమంగా పెరిగే అవకాశం ఉందని వాతా వరణ శాఖ అధికారులు వెల్లడించారు. అల్పపీ డనంబంగాళాఖాతంలో ఏర్పడ్డ అల్పపీడన ప్రభావంతో ఏపీలోని పిలు జిల్లాల్లో రానున్న రెండు రోజుల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారా మరాజు, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, ఏలూరు, ఎన్టీఆర్, గుం టూరు, ప్రకాశం, నంద్యాల, అనంత పురం, సత్యసాయి జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన వర్షం కురిసే అవకాశం ఉందని అధికా రులు వెల్లడించారు. అదే విధంగా రేపు (శు క్రవారం) శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీ పురం మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖ పట్నం, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, ప్రకాశం, నెల్లూరు, శ్రీ సత్యసాయి, అన్నమయ్య జిల్లాల్లో వర్షాలు కురిసే ఛాన్స్ ఉంది.అదే విధంగా చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ పిడు గులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉంది. మరో వైపు ఉష్ణోగ్రతలు పలు ప్రాంతాల్లో భారీగా నమోదు అవుతున్నాయి. కర్నూలు జిల్లా ఉలిందకొండలో అత్యధికంగా 40.8 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ప్రకాశం జిల్లా దరిమడుగలో 40.3 డిగ్రీలు, చిత్తూరు జిల్లా తవణంపల్లెలో 40.1 డిగ్రీలు, కడప జిల్లా అమ్మలమడుగులో 39.9 డిగ్రీలు, అల్లూరి సీతారామరాజు జిల్లా ఎర్రంపేటలో 38.7, అమ వతి లో 38.7 డిగ్రీల చొప్పున ఉష్ణోగ్రతల నమోదైనట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. అటు.. తెలంగాణలోనూ భిన్నమైన వాతావరణ పరిస్థితులు నెలకున్నాయి.పొడి వాతావరణం ఉత్తర భారత నుంచి దక్షిణ భారతం వైపు పొడి వాతావరణంతో కూడిన ఈదురు గాలులు వీస్తున్నా ని వాతావారణ శాఖ అధికారులు చెప్పుకొచ్చారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో ఉష్ణోగ్రతలు క్రమం పెరిగే అవకాశం ఉంద న్నారు. హైదరాబాద్‌లో 38 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. ఈ రోజు, రేపు ఆంధ్రప్రదేశ్, తెలంగాణలలో పలు జిల్లాల్లో వర్షాలు పడే అవకాశముందని తెలిపింది. పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్ప పీడనం కొనసాగుతుందని పేర్కొంది. రానున్న ఇరవై నాలుగు గంటల్లో ఇది బంగాళాఖాతం వైపు కదిలే అవకాశం ఉందని వాతావరణ శాఖ చెప్పింది. అనంతరం ఉత్తర, ఈశాన్య దిశగా తిరిగి ఇది బంగా ళాఖాతంలో బలహీనపడు దని అధికారులు తెలిపారు. దీని ప్రభావంతో నేడు కూడా అకస్మాత్తుగా పిడుగులతో కూడిన వర్షాలు పడే ఛాన్స్ ఉందని పేర్కొంది.

## కువైట్‌లో కాకినాడ మహిళపై యాసిడ్ అటాక్

**కడప :**భర్త మరణంతో కుటుంబానికి ఆమె అండగా నిలబడాలని నిర్ణయించుకుంది. అందుకే కష్టం అయినా కానీ జీవనోపాధి కోసం కువైట్ పయనం అయ్యింది. రెండు నెలల క్రితం వైఎస్సార్ కడప జిల్లాకు చెందిన ఒక ఏజెంట్ ద్వారా కువైట్ వెళ్లింది. అక్కడ ఓ ఇంట్లో పనిచేస్తే 150 దీనార్లను వేతనంగా ఇస్తారని ఒప్పందం కుదిరింది. కట్ చేస్తే ఇస్తామని హామీ ఇచ్చిన జీతం ఇవ్వకపోవడంతో ఇదేంటని ప్రశ్నించింది. దాంతో ఆమెపై యాసిడ్ తో దాడి చేయడమే కాకుండా పిచ్చి



ఆసుపత్రిలో చేర్పించారు. హాస్పిటల్ సిబ్బంది బాధితురాలి కుటుంబ సభ్యులకు సమాచారం అందించడంతో ఈ విషాద గాథ వెలుగులోకి వచ్చింది.ఈ దారుణ ఘటనకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళ్తే.. కాకినాడ జిల్లా ఈ.కొత్తపల్లి మండలం పొన్నాడకు చెందిన కాకాడ లక్ష్మి భర్త మృతి చెందడంతో కుటుంబ పోషణ కోసం 2 నెలల క్రితం కడప జిల్లాకు చెందిన ఓ ఏజెంట్ ద్వారా కువైట్ వెళ్లారు. ఉద్యోగంలో చేరే ముందు నెలకు 150 దీనార్లు వేతనంగా ఇస్తామని చెప్పారు. అయితే తీరా అక్కడకి వెళ్లిన తర్వాత 100 దీనార్లు ఇవ్వడంతో ఇదేంటని ఆమె యజమానులను ప్రశ్నించింది.దాంతో వారు కోపంతో లక్ష్మిపై యాసిడ్ పోసి, పిచ్చాసుపత్రిలో చేర్పించారు. పది రోజుల క్రితం ఈ ఘటన జరిగింది. బాధితురాలు కోలుకున్న తర్వాత జరిగిన విషయాన్ని ఆసుపత్రి సిబ్బందికి చెప్పింది. దీంతో వారు ఆమెతో పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయించారు. అలాగే, కుటుంబ సభ్యులకు కూడా సమాచారం ఇచ్చారు. అయితే లక్ష్మి పాస్‌పోర్టు యజమానుల వద్ద ఉండిపోవడంతో, తమపై పెట్టిన కేసును వెనక్కి తీసుకుంటేనే దానిని తిరిగి ఇస్తామని వేధిస్తున్నట్టు లక్ష్మి వాపోతుంది.ఈ పరిస్థితుల్లో ఏం చేయాలో తెలియక ఆసుపత్రిలోనే మగ్గిపోతోంది ఆ మహిళ. లక్ష్మిని కువైట్‌కు పంపిన ఏజెంట్‌ను సంప్రదిస్తే డబ్బులు డిమాండ్ చేస్తున్నాడని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం స్పందించి లక్ష్మిని ఆదుకోవాలని.. స్వదేశానికి తీసుకురావాలని వేడుకుంటున్నారు.

## బీ అలర్ట్.. తెలంగాణలో మళ్లీ భూకంపం.. అమరావతి వరకు ఎఫెక్ట్

**అమరావతి :**ఈ మధ్య ప్రపంచవ్యాప్తంగా భూకంపాలు సంభవిస్తున్నాయి. ముఖ్యంగా హిమాలయ, మయన్మార్– చైనా సరిహద్దుల్లో భూకంపాలు ఎక్కువగా వస్తుంటాయి. అయితే తాజాగా ఎర్త్‌క్వేక్ సంస్థ బాంబ్ పేల్చింది. త్వరలో తెలంగాణలో మళ్లీ భూకంపం రాబోతోందని హెచ్చరించింది. తమ పరిశోధన ప్రకారం తెలంగాణలోని రామగుండం సమీపంలో భూకంపం వచ్చే అవకాశం ఉందని అంచనా వేసింది. దీని ప్రభావం రాష్ట్రంలోని వరంగల్, హైదరాబాద్ వరకు ఉంటుందని తమ సర్వేలో తేలిందిని వివరించింది. అయితే ఎపిక్ ఎర్త్‌క్వేక్.. గతంలో కొన్ని ప్రాంతాల్లో భూకంపం వస్తుందని ముందుగానే అంచనా వేసింది. అవి కొన్నిసార్లు నిజం అయ్యాయి.తెలంగాణలో త్వరలో భూకంపం రాబోతో ందని.. ఎపిక్ ఎర్త్‌క్వేక్ అంచనా వేసింది. తమ పరిశోధన ప్రకారం.. తెలంగాణలోని రామగుండం సమీప ంలో భూకంపం వచ్చే అవకాశం ఉందని స్పష్టం చేసింది. దీని ప్రభావం రాష్ట్రంలోని వరంగల్, హైదరాబాద్ వరకు ఉంటుందని వివరించింది. అటు ఏపీలోని అమరావతి వరకు ఈ భూకంప



తీవ్రత ఉండొచ్చని అంచనా వేసింది. మహారాష్ట్ర వరకు దీని ప్రభావం ఉంటుందని స్పష్టం చేసింది. ఎపిక్ ఎర్త్‌క్వేక్.. గతంలో కొన్ని ప్రాంతాల్లో భూకంపం వస్తుందని ముందుగానే అంచనా వేసింది. ఆ అంచనాలు కొన్నిసార్లు నిజం అయ్యాయి. డిసెం బర్ 4, 2024న ములుగు జిల్లా మేడా రం వద్ద 5.3 తీవ్రతతో భూకంపం సంభవి ంచింది. దీని ప్రభావం హైదరాబాద్, వరంగల్, ఖమ్మం, ఆంధ్రప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాల్లో కూడా కనిపించింది. ఆ తర్వాత డిసెంబర్ 7, 2024–మహ బూబ్‌నగర్ జిల్లా దాసరిపల్లి వద్ద 3.0 తీవ్రతతో మరోసారి భూకంపం సంభవి ంచింది. తెలంగాణ ప్రాంతం సాధారణంగా తక్కువ భూకంప ఉంది.

# ఏమిటీ ఓపీటీ యూఎస్ లో 3 లక్షల మంది మనోళ్లకు నిద్ర పోనివ్వని ఓటీపీ



**అమెరికా:**అగ్రరాజ్యం అమెరికాకు రెండోసారి అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన ట్రంప్ చేస్తున్న విధ్వంసం అంతా ఇంతా కాదు. అమెరికాను నంబర్ వన్ లో నిలపటమే తన లక్ష్యంగా పేరుకునే ఆయన.. ఎడాపెడా నిర్ణయాలు తీసుకుంటూ ప్రపంచ దేశాలకు షాకుల మీద షాకులు ఇస్తున్నారు. అదే పనిగా నోటికి.. చేతికి పని చెబుతూ ఎవరికి మనశ్శాంతి లేకుండా చేస్తున్నారు. ట్రంప్ తాజా విధానాల నేపథ్యంలో అమెరికాలో ఉన్న విదేశీయులకు దినదిన గండగా పరిస్థితులు ఉంటున్నాయి.అమెరికాలో ఉన్నత విద్య పూర్తైన తర్వాత మూడేళ్లు అక్కడే ఉండి.. ఉద్యోగం వెతుక్కునేందుకు.. పని చేసుకునేందుకుఇచ్చే ఆప్షనల్ ప్రాక్టికల్ ట్రైనింగ్ ను సింపుల్ గా చెప్పాలంటే ‘ఓటీపీ’గా వ్యవహరిస్తారు. అయితే.. ఈ ఓటీపీ అనుమతిని రద్దు చేసేందుకు వీలుగా ట్రంప్ సర్కారు సమాలోచనలు చేస్తుంది. అదే జరిగితే.. అమెరికాలోని మూడు లక్షల మంది భారతీయులు ఎఫెక్టు అవుతారని చెబుతున్నారు. ఓటీపీని రద్దు చేసేందుకు వీలుగా బిల్లును తీసుకురావాలని భావిస్తున్నారు.ఈ నిర్ణయంతో.. అమెరికాలోని విదేశీ విద్యార్థులకు నిద్ర లేకుండా చేస్తోంది. అంతేకాదు.. ఉద్యోగం సాధించి హెచ్ 1బీ వీసాల మీద ఉన్న వారు ప్రశాంతంగా లేకుండా వీసా విధానాల్ని కఠినతరం చేశారు. వీటికి తోడు శాశ్విత పౌరసత్వాన్ని ఇచ్చే గ్రీన్ కార్డులున్న వారినీ ఎయిర్ పోర్టుల్లో గంటల తరబడి తనిఖీలు చేయటంతో గ్రీన్ కార్డు హోల్డర్స్ సైతం టెన్షన్ పుట్టిస్తోంది.ట్రంప్ ప్రభుత్వం కానీ ఓటీపీని రద్దు చేసేలా బిల్లునుకాంగ్రెస్ లో ప్రవేశపెట్టి.. అందుకు తగ్గట్లు నిర్ణయం తీసుకుంటే దాదాపు మూడు లక్షల మంది విద్యార్థులు కష్టాల్ని ఎదుర్కోవాల్సి ఉంటుందని చెబుతున్నారు. సైన్స్.. టెక్నాలజీ.. ఇంజినీరింగ్.. మ్యాథ్స్ రంగాల్లో ఉన్నత చదువు కోసం అమెరికాకు వచ్చే విదేశీ విద్యార్థులకు ఓటీపీ సౌకర్యం లభిస్తుంది. ఇప్పుడు అందుకు భిన్నంగా చదువు పూర్తైన వెంటనే వారి వారి దేశాలకు తిరిగి వెళ్లేందుకు వీలుగా ప్లాన్ చేస్తున్న వైనం విదేశీ విద్యార్థుల గుండెల్లో రైళ్లు పరిగెత్తేలా చేస్తున్నాయి. నిజానికి ఈ ఓపీటీ వల్ల అత్యధికంగా లాభ పడుతోంది మనోళ్లే. ఇప్పుడు ఆ విధాన్ని తప్పు పడుతూ.. ఆ అనుమతుల్ని రద్దు చేయాలన్న ఆలోచనలో అధికార పక్ష నేతలు భావిస్తున్నారు.ఒకవేళ ఓపీటీ విధానాన్ని రద్దు చేస్తే.. ఉన్నత చదువు పూర్తైన వెంటనే విద్యార్థులంతా అమెరికాను విడిచిపెట్టి వెళ్లాల్సి ఉంటుంది. దీంతో వారి కెరీర్ మీద తీవ్ర ప్రభావాన్ని చూపుతుందని చెబుతున్నారు. ఇక్కడ మరో విషయం ఉంది. ట్రంప్ సర్కారు తీసుకునే ఈ నిర్ణయంతో విదేశీ విద్యార్థుల మీదే కాదు.. అమెరికాలోని విశ్వవిద్యాలయాల మీదా ప్రభావం చూపుతుందని చెబుతున్నారు. ఓటీపీ సౌకర్యాన్ని ట్రంప్ ప్రభుత్వం రద్దు చేస్తే.. వర్సిటీల్లో ఆడ్మిషన్లకు ఆదరణ తగ్గుతుందని.. చివరకు తమ మీదా తీవ్ర ప్రభావాన్ని చూపుతుందని విశ్వవిద్యా లయాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. మరి.. ఈ విషయంలో ట్రంప్ సర్కారు ఆలోచన ఎలా ఉం టుంద"న్నది ఆసక్తికరంగా మారింది.

# రైతులకు అదిరిపోయే శుభవార్త.. ఆ డబ్బులు మీ ఖాతాలలో



**హైదరాబాద్ :**తెలంగాణ ప్రభుత్వం రైతులకు శు భవార్త చెప్పింది. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు తెలంగాణ రైతాంగానికి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని అమలు చేయడానికి సిద్ధమైంది. అందులో భాగంగా త్వరలోనే అన్నదాతల ఖాతాలలో నగదు జమ చేయనున్నట్టు పేర్కొంది. సన్న ధాన్యం పండించిన రైతులకు క్వింటాలుకు 500 రూపాయల బోనస్ ఇస్తామని చెప్పిన తెలంగాణ ప్రభుత్వం ఆ హామీని నెరవేర్చే పనిలో పడింది.సన్న ధాన్యం కొనుగోళ్లను మొదలుపెట్టిన ప్రభుత్వంఈ క్రమంలోనే ప్రస్తుతం యాసంగి సీజన్లో రాష్ట్రవ్యాప్తంగా ధాన్యం కొనుగోళ్లకు శ్రీకారం చుట్టింది. ఇప్పటికే కామారెడ్డి, నల్గొండ, సిద్దిపేట, నిజామాబాద్ జిల్లాలలో కొనుగోలు మొదలు కాగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలోనూ సన్న ధాన్యం కొనుగోళ్లను జరిపి ధాన్యం సేకరించిన వెంటనే రైతులకు క్వింటాల్ కు 500 రూపాయలు వారి ఖాతాలలో జమ చేసేలాగా కార్యచరణ రూపొందించి ముందుకు సాగుతుంది.ఈ సీజన్లో 30 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం వస్తుందని ప్రభుత్వ అంచనా వేస్తుంది. అయితే ఈ ధాన్యం కొనుగోలు చేయడానికి 1500 కోట్ల రూపాయలు అవసరం అవుతున్నాయి.
ఇక మరోవైపు కొనుగోలు కేంద్రాలలో ధాన్యం నాణ్యతను నిర్ధారించటం కోసం కూడా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. గింజ పొడవు వెడల్పును కొలిచేందుకు మైక్రో మీటర్లను ఏర్పాటుచేసి ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నారు.సన్న రకం వడ్లు పండించేలా ప్రభుత్వ ప్రోత్సాహంతెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పేదలకు సన్న బియ్యం ఇస్తున్న క్రమంలో రాష్ట్రంలో సన్న బియ్యం పండించేలా రైతులను ప్రోత్సహిస్తోంది ప్రభుత్వం. క్వింటాలుకు 500 రూపాయల బోనస్ ఇచ్చి రైతన్నలకు అండగా నిలుస్తుంది. ఈ క్రమంలోనే రైతులు ధాన్యాన్ని నేరుగా కొనుగోలు కేంద్రాల వద్దకు తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని అలాగే ప్రభుత్వం ఇస్తున్న బోనస్ ను కూడా పొందాలని చెప్తోంది.
యాసంగి ధాన్యం కొనుగోళ్ళు.. బోనస్ ఖాతాలోఎట్టి పరిస్థితులలోనూ దళారులను ఆశ్రయించ కూడదని రేవంత్ రెడ్డి సర్కార్ సూచిస్తుంది. ఏది ఏమైనా సన్నరకం వడ్లు పండించిన వారికి ప్రస్తుతం యాసంగి సీజన్లో 500 రూపాయల బోనస్ ను ఇస్తుంది. ఈ డబ్బులు సన్న ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద అమ్మిన రైతుల ఖాతాలలో నేరుగా పడనున్నాయి

# మరో ప్రధాన ఎక్స్ ప్రెస్ రైలు చర్లపల్లి నుంచే



**సికింద్రాబాద్ :**దక్షిణ మధ్య రైల్వే అధికారులు మరో కీలక ప్రకటన చేసారు. ఇప్పటికే సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుంచి రాకపోకలు సాగించే పలు రైళ్లను చర్లపల్లి టెర్మినల్ కు మారుస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఇప్పుడు మరో ప్రధాన రైలు రాకపోకల్లోనూ మార్పులు చేసారు. సికింద్రాబాద్ స్టేషనల్ లో ఆధునీక రణ పనులు జరుగుతుండటంతో రైళ్ల రాకపోకల్లో మార్పులు చేస్తున్నారు. సికింద్రాబాద్ లో రైళ్ల రద్దీని తగ్గించడానికి చర్లపల్లి టెర్మినల్‌ను రైల్వేశాఖ సిద్ధం చేసింది. ఇప్పుడు సికింద్రాబాద్ నుంచి వెళ్లే మరో రైలుకు సంబంధించి ప్రకటన చేసారు.
తాజా మార్పులుసికింద్రాబాద్–రేపల్లెమధ్య నడిచే(17645) ఎక్స్‌ప్రెస్ బయల్దేరే టెర్మినల్ ఈ నెల 15 నుంచి చర్లపల్లికి మారుస్తున్నట్లు దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది. ఈ రైలు చర్లపల్లి నుంచి ఇంతకు ముందు ప్రకటించిన సమయం మధ్యాహ్నం 1.30గంటలకు బదులు మధ్యాహ్నం ఒంటి గంటకు (అరగంట ముందుగా) బయల్దేరుతుందని వెల్లడించారు. ఈ మార్గంలో ఆగే ఇతర స్టేషన్లు/ వేళల్లో ఎటువంటి మార్పులేదని పేర్కొన్నారు. సుదీర్ఘ కాలంగా ఈ రైలు ఈ మార్గంలో కొనసాగు తోంది. తొలుత ప్యాసింజర్ రైలుగా ప్రారంభమై.. తరువాత ఎక్స్ ప్రెస్ గా మార్పు చేసారు. ఈ మార్గంలో పెద్ద సంఖ్యలో ప్రయాణీకులు ఈ రైలును వినియోగిస్తారు.ఇప్పటికే పలు రైళ్లు చర్లపల్లి నుంచి నడుస్తున్నాయి. తిరుపతి–ఆదిలాబాద్?కృష్ణా ఎక్స్‌ప్రెస్(17405) చర్లపల్లి టెర్మినల్‌నుంచి రాత్రి 8.10 గంటలకు బయలుదేరుతుంది. ఈ రైలు బొల్లారం స్టేషన్?లో రాత్రి 9.14కి ఆగుతుంది. మళ్లీ ఆదిలాబాద్?నుంచి తిరుగు ప్రయాణంలో ఈ రైలు(17406) బొల్లారం స్టేషన్‌కు ఉదయం 4.29 గంటలకు, చర్లపల్లికి 5.45 గంటలకు వస్తుంది. కాకినాడ–లింగంపల్లి ప్రత్యేక రైలు (07446) ఉదయం చర్లపల్లి నుంచి 7.20 గంటలకు బయలుదేరుతుంది. లింగంపల్లికి 9.15కి చేరుతుంది.రైల్వే అధికారుల నిర్ణయం
తిరుగు ప్రయాణంలో ఈ రైలు (07445) లింగంపల్లి నుంచి సాయంత్రం 6.30 గంటలకు బయ లుదేరి చర్లపల్లికి 7.30 గంటలకు చేరుతుంది. ఈ నిర్ణయం జులై 1 వరకు అమల్లో ఉంటుంది. కాజీపేట–హడాప్సర్ఎక్స్‌ప్రెస్(17014) చర్లపల్లికి రాత్రి 8.20 గంటలకు వస్తుంది. తిరుగు ప్రయాణంలో ఈ రైలు (17013) చర్లపల్లికి తెల్లవారుజామున 3 గంటలకు చేరుతోంది. ఇక,లింగంపల్లి–విశాఖపట్టణం(12806)జన్మభూమి ఎక్స్‌ప్రెస్ఉదయం 7.15కి చర్లపల్లికి వస్తుంది. తిరుగు ప్రయాణంలో ఈ రైలు (12805) సాయంత్రం 6.05 గంటలకు చర్లపల్లి చేరుతుంది. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనులు పూర్తయ్యే వరకూ ఉండనున్నాయి.

# పాత వాహనదారులకు కేంద్ర హెచ్చరిక.. హెచ్‌ఎస్‌ఆర్‌పీ లేకుండా రోడ్డెక్కితే కేసు

**హైదరాబాద్ :**మీ వాహనం 2019 ఏప్రిల్ 1వ తేదీకి ముందు తయారైందా? అయితే ఇకపై మీకు హై సెక్యూరిటీ నంబర్ ప్లేట్ తప్పనిసరి! కేంద్ర రవాణాశాఖ తాజా ఉత్తర్వుల ప్రకారం, ప్రతి వాహన యజమానుడు తన వాహనానికి హెచ్‌ఎస్‌ఆర్‌పీ అమర్చుకోవాల్సిందే. ఈ నిబంధన అన్ని రకాల వాహనాలకు వర్తించనుంది . సెప్టెంబర్ 30, 2025న గడువు ముగియ నుం డగా, ఆలోగా కొత్త నంబర్ ప్లేట్‌ను అమర్చకపోతే జరిమానాలు తప్పవు.ఈ నూతన మార్గదర్శకాలు బుధవారం విడుదలైన గెజిట్ నోటిఫికేషన్‌తో అధికారికంగా అమలులోకి వచ్చాయి. ఈ చర్య ప్రధానంగా రోడ్డు భద్రతను మెరుగుపర్చడం, నకిలీ నంబర్ ప్లేట్లను అరికట్టడం, చోరీల నివారణ వంటి అంశాలపై దృష్టిసారించింది. అంతేగాక, ఇది సుప్రీం కోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు తీసుకున్న కీలక నిర్ణయం తీసుకుంది..




పాత వాహన యజమానులు తప్పక ఈ నంబర్ ప్లేట్‌ను అమర్చుకోవాల్సిందే. అది లేకుండా వాహనాన్ని అమ్మడం, కొనడం, ట్రాన్స్‌ఫర్ చేయడం, బీమా చేయించడం, పొల్యూషన్ సర్టిఫికెట్ పొందడం సాధ్యం కాదు. సెప్టెంబర్ 30 తర్వాత హెచ్‌ఎస్‌ఆర్‌పీ లేని వాహనాలపై కఠినంగా వ్యవహరిం చనున్నారు. రవాణాశాఖ నిబంధనల ప్రకారం, ఇటువంటి వాహనాలపై కేసులు నమోదు చేయబడతాయి.వాహన తయారీ కంపెనీలు తమ డీలర్ల వద్ద హెచ్‌ఎస్‌ఆర్‌పీ అమర్చే సౌకర్యాన్ని కల్పించాలి. అలాగే, ఈ సేవకు సంబంధించిన రుసుములు స్పష్టంగా ప్రదర్శించాలి. వాహనదారులు ఇంటికే నంబర్ ప్లేట్ సర్వీసు కోరితే అదనంగా సేవా రుసుము వసూలు చేయవచ్చు. ఎలా దరఖాస్తు చేయాలి?వాహనదారులు వెబ్‌సైట్‌లోకి వెళ్లి, తమ వాహన వివరాలు నమోదు చేయాలి. అనంతరం సమీప ఫిట్మెంట్ సెంటర్‌లో అపాయింట్మెంట్ బుక్ చేసుకోవచ్చు. ప్లేట్ అమర్చిన తర్వాత దాని ఫోటోను అప్‌లోడ్ చేయాలి.

# కాంగ్రెస్ కుల రాజకీయం ప్రమాదం!

కులరహిత సమాజాం కావాలని ఎలుగెత్తుతున్న వారికి..రాహుల్ లేదా కాంగ్రెస్ తీర్మానాలు చెంపపెట్టు లాంటివి. దేశంలో కులగణన అవసరమా లేదా అన్నది వీరు చెప్పాలి. ముఖ్యంగా లెఫ్ట్ పార్టీలు ఈ విషయంలో తమ అభిప్రాయం చెప్పాల్సిన అవసరం ఏర్పడింది. కులాలతో సమాజాన్ని చీల్చడం అవసరమా అన్నది తేల్చాలి. రాజకీయ పార్టీలు తమ ఓటు బ్యాంక్ కోసం చేసే దుర్మార్గపు ఎత్తులను అందురూ ఓ కన్నేసి నిలదీయాలి. అహ్మదాబాద్‌లో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో మరోమారు కులగణనకు ప్రాముఖ్యతను ఇచ్చింది. తెలంగాణ రాష్ట్రం కులగణన చేసి అద్భుతం చేసిందని రాహుల్ అన్నారు. ఇలా దేశమంతా కుల గణన చేయాలని కాంగ్రెస్ కోరుకుంటోంది. తెలంగాణలో చేశారు. ఏం సాధించారన్నదానికి సమాధానం లేదు. వెనకబడిన వర్గాలకు వారి వాటా దక్కడం లేదని రాహుల్ కన్నీరు ఒలకబోసారు. ముందుగా కాంగ్రెస్ నుంచే సంస్కరణలు రావాలి. తమ కుటుంబం నుంచి ముగ్గురు ఎంపిలు ఉన్నారు. సోనియా, రాహుల్, ప్రియాంకల్లో ఒకరుమాత్రమే ఎంపిలుగా ఉండి, మిగతా రెండి ఆదివాసీ లేదా దళితులకు కేటాయించి ఆదర్శం చాటాలి. అప్పుడే వారి మాటలకు అర్థం ఉంటుంది. కేవలం డమ్మీగా మల్లికార్జున ఖర్గేను కూర్చోబెడితే సరిపోదు. కులగణన, కటుంబ పాలన పోతే తప్ప ఈ దేశం బాగుడపదు. ప్రధాని మోదీ మతాల మధ్య చిచ్చు పెట్టి దేశాన్ని విభజించాలని చూస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి కూడా స్థాయికి మించి విమర్శలు చేశారు. మతాల మధ్య బ్రిటిషర్లు చిచ్చు పెడితే దానిని కొనసాగించిందే కాంగ్రెస్ పార్టీ. ఈ విషయం చరిత్ర చూస్తే తెలుస్తుంది. మోడీ కులగణన వద్దనే అంటున్నారు. సమాజాన్ని చీల్చవద్దని అంటున్నారు. చీల్చాలని చూస్తున్న కాంగ్రెస్ మోడీని ఎలా విమర్శిస్తుందన్నది సిఎం రేవంత్ రెడ్డి చెప్పాలి. గాంధీ సిద్ధాంతాలకు వ్యతిరేకంగా పనిచేస్తూ గాడ్సే సిద్దాంతాన్ని ప్రోత్సహిస్తున్నారని రేవంత్ చేసిన వ్యాఖ్యల్లో కూడా బలం లేదు. కేవలం రాహుల్ మెప్పుకోసం సిఎం రేవంత్ తంటాలు పడుతున్నారు. కులగణనపై తెలంగాణలో విమర్శలు వచ్చాయి. అసమగ్రంగా ఉందని అన్నారు. ముస్లింలను బిసిల్లో చేర్చడంపై బిజెపి విమర్శిస్తోంది. దీనికి సమాధానం లేదు. దేశ యువత ఏకం కావాల్సిన సమయం వచ్చిందంటున్న వారు...కులాలతో విభజించిన తరవాత ఇక ఎలా ఏకమవుతారో కాంగ్రెస్ పెద్దలు ఆత్మవిమర్శ చేసుకోవాలి. ప్రజల్లో ఐక్యత లేకుండా కులాల కుంపట్లు రాజేయడం ద్వారా రాజకీయ చలి కాచుకోవాలని కాంగ్రెస్ చూస్తోంది. ఈ ఉచ్చులో ప్రజలు పడకపోవడమే మంచిది. ఇప్పుడిప్పుడే విదేశాల్లో అవకాశాలతో అమెరికా,తదితరదేశాల్లో ఉద్యోగాలు పొందిన యువత, కులాల కుంపట్లకు దూరంగా ఉన్నారు. దేశాన్ని విభజించడమే మోదీ లక్ష్యం అంటున్న రేవంత్ రెడ్డి..దేశాన్ని ఎవరు ఎప్పుడు ఎలా విభజించారో..దాని పర్యవసానాలు ఎలా ఉన్నాయో గుర్తిస్తే మంచింది. తెలంగాణలో బీజేపీని, మోదీని అడుగు పెట్టనివ్వం అని అంటున్న రేవంత్ రెడ్డి ఎమ్మెల్సీ ఎన్నికల్లో తలబొప్పి కట్టిన విషయం మరచి పోయినట్లు ఉన్నారు. రాజకీయాల్లో హుందాగా మాట్లాడడం అవసరం అని గుర్తిస్తే మంచిది. ఇకపోతే కాంగ్రెస్ సమావేశం ప్రధానంగా కులగణన చుట్టే తిరిగింది. కులగణన ద్వారా తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలిచిందని, దేశమంతా కలుగణన జరగాలన్నదే కాంగ్రెస్ లక్ష్యమని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చెప్పి , ఆయన దేశంలో విభజనకు బీజం వేస్తున్నారు. ఆయా వర్గాలకు వారి హక్కులు లభించాలంటే ఎవరు ఎంతమంది ఉన్నారన్న లెక్క తేలాల్సి ఉందన్న భాష్యం చెప్పారు. ప్రైవేట్ సంస్థల్లో దళితులు, ఆదివాసీలు, ఇతర వెనకబడిన వర్గాలకు వారి వాటా దక్కడం లేదని వాపోయారు. ఆదానీ, అంబానీ కంపెనీల ఉద్యోగుల జాబితా తీయాలన్నారు. తరచూ అమెరికా వెళుతున్న రాహుల్ అక్కడకి వెళ్లి భారత్ నుంచి ఎంపిక చేసుకునే వారిని కులాల వారీగా ఎంచుకోవాలని చెబితే బాగుంటుంది. ఆయా కంపెనీలత సిఇవోలతో సమావేశాలు పెట్టి ఇలాంటి డిమాండ్ చేయాలి. అంతెందుకు వారసత్వ పార్టీకి నాయకుడుగా ఉన్న రాహుల్ తమ కుటుంబానికి ఉన్న మూడు ఎంపి సీట్లు త్యాగం చేసి పోరాడితే బాగుంటుంది. కానీ ఆ పని మాత్రం చేయరు.



ఇకపోతే రాజ్యాంగమే కాంగ్రెస్ ఆత్మ అని, దానిని పరిరక్షించుకునేందుకు మనమంతా కలసి పోరాడాలని పిలుపునిచ్చారు. నిజానికి రాజ్యాంగానికి వచ్చిన ప్రమాద మేమిటో చెప్పలేదు. బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్ మత స్వేచ్ఛ మీద దాడి చేస్తున్నాయని రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలు నమ్మడానికి దేశ ప్రజలు సిద్ధంగా లేరు. దేశంలో కాంగ్రెస్ ఏలుబడిలో మెజార్టీ హిందువులు ఎలా ఊచకో తకు గురయ్యారో మననం చేసుకోవాలి. ఉమ్మడి ఎపిలో కాంగ్రెస్ పాలనలో మతకల్లోలాల్లో ఎంతమంది అమాయకులు బలయ్యారో గుర్తు చేసుకోవాలి. 370 ఉక్కు చట్రంలో కాశ్మీర్‌లో మెజార్టీ హిందువుల ఊచకోత ఎలా జరిగిందో చెప్పాలి. కాంగ్రెస్ ఐడియా లజీ రాజ్యాంగమని.. అందుకే బీజేపీ ధ్వంసం చేస్తోందని ఆరోపి ంచినంత మాత్రాన కాంగ్రెస్ అరాచకాలు దాచితే దాగే సత్యాలు కావు. ఆధునిక సమాజంలో ఎవరికి వారు తమ కులవృత్తులను వదిలేశారు. తమకోసం అవసరమైన వృత్తులను ఎంచుకున్నారు. అలా వారు ప్రపంచంతో కలసి నడుస్తున్నారు. కులాల కుంపట్లకు దూరంగా ఉండాలని దేశంకోరుకుంటుంటే రాహుల్ కులాల కుంపట్లు పెట్టి రాజకీయ లబ్ధికోసం పోరాడు తున్నారు. కులగణన వల్ల దేశంలో బీసీల సంఖ్య ఎంతో తెలుస్తుం ది. దాంతో ఏం చేస్తారు. ఎస్సీ,ఎస్టీ, బిసిల్లో కొందరు ఇప్పుడు రాజకీయంగా, ఆర్థికంగా ఎదిగారు. వారిని ఫలాన కులం అని చెప్పగలమా అన్నది ఆలోచన చేయాలి. దళితులను.

## ట్రంప్ సుంకాలకు అనుగుణంగా వ్యూహాలు

● వ్యవసాయ ఉత్పత్తులకు ఎగుమతులు పెంచాలి



**న్యూఢిల్లీ,ఏప్రిల్10:** ట్రంప్ సుంకాలు విధిస్తున్న తరుణంలో మనం కూడా జాగ్రత్తగా ఉండాలి. మన ఎగుమతులకు డిమాండ్ పెంచుకోవాలి. ట్రంప్ సుంకాలకు అనుగుణంగా మన ఉత్పత్తులకు డిమాండ్ పెంచుకోవాలి. దేశీయంగా వ్యవసాయ ఉత్పత్తులు పెరుగుతున్నందున వాటిని ఎగుమతి చేయడం ద్వారా రైతులకు లబ్ధి చేకూర్చాలి. ఒక్క అమెరికానే కాకుండా మిగా ప్రపంచం వైపు దృష్టి సారించాలి. వ్యవసాయరంగంలో విప్లవాత్మకనిర్ణయాలు తీసుకోవాల్సిన సమయం వచ్చింది. పంటల ఎగుమతులు లక్ష్యంగా వ్యవసాయం మారాలి. సేంద్రియం వైపు సాగు మళ్లకుంటే ప్రజలు మరింతగా అనారోగ్యం పాలు కాగలరని నిపుణులు హెచ్చరిస్తున్నారు. బహుళ జాతి కంపెనీలకూ ఎర్ర తివాచీలు పరుస్తున్న ప్రభుత్వాలు రైతులను అనుత్పాదక రంగాలుగా చూస్తున్న తీరు మారాల్సి ఉంది. స్వాతంత్ర్యం లభించి 78సంవత్సరాలు పూర్తయినా ఈ ఆధునిక ఆర్థిక వ్యవస్థలో రైతుల సమస్యలు మరింత జఠిలం అవుతున్నాయే తప్ప పరిష్కారం కావడం లేదు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు స్పష్టమైన వ్యవసాయిక విధానం లేకపోవడం రైతుల పాలిట శాపంగా మారిపోయింది. ఫ్రీ మార్కెట్ అనేది ఒక అభూత కల్పన మాత్రమే అయ్యింది. దేశ ఆర్థిక వ్యవస్థ 8నుంచి 9శాతం వరకూ వృద్ధి జరుగుతున్నప్పటికీ, వ్యవసాయ ఉత్పత్తులు పెరుగుతన్నా రైతుల ఆర్థిక వ్యవస్థ మాత్రం బాగుపడడం లేదు. అవసరం లేకున్నా ఇబ్బడిముబ్బడిగా ఆహారధాన్యాలను దిగుమతి చేసుకోవడం కూడా రైతులకు శాపంగా మారింది. కల్తీలు కూడా రైతును కాటేస్తున్నాయి. పంటల విధానంలో శాస్త్రీయ దృక్పథం లోపించడం, సేంద్రియ ఎరువుల బదులు రసాయన ఎరువులు వాడడం వల్ల భూమి సారం తగ్గుతోంది. ఏ పంటపండించినా గిట్టుబాటు ధరలు లభించడం లేదు. మనరైతులనే ప్రోత్సహించి పంటల దిగుబడి పెంచుకోవాలి. పెరిగిన ఉత్పత్తులను ఎగుమతి చేసుకునేలా విధానాలు రూపొందించాలి. రైతులను కాపడుకునేలా రైతాంగ విధానాలు వస్తే తప్ప వారు బతికి బట్ట కట్టేలా లేరు. కరువులు వచ్చినా, వర్షాలు కురిసినా రైతుల దుర్భర పరిస్థితులలో ఎలాంటి మార్పూ కనిపించడం లేదు. మరోవైపు ప్రతి సంవత్సరం వేలాది మంది రైతులు పట్టణాలకు వలస వెళ్ళి దినసరి కూలీలుగా మారుతున్నారు. వ్యవసాయభూమి లేని కూలీలు కౌలుకు తీసుకొని నష్టాలపాలయి బ్రతుకునీడ్చలేక, అవమానం భరించలేక, చివరికి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. రైతులని కాపాడుకుని, వ్యవసాయాన్ని పండగ చేస్తామంటున్న ప్రభుత్వాలు ఆ దిశగా అడుగులు వేయాలి. చిత్తశుద్ధితో పనిచేసే వ్యవస్థను రూపొందించాలి. రైతులను ఓటు బ్యాంకుగా చూడకుండా మనకు పట్టెడు అన్నం పెట్టే తల్లిగా చూసుకోవాలని సూచించారు. రైతుల సమస్యలను పట్టించుకునే దిశగా కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు కీలక నిర్ణయాలు తీసుకోవాలి.ఏటా ఒక విధానంగా గాకుండా, రుణమాఫీలు అవసరం లేని విధంగా రైతులు స్వయం సమృద్ధిగా ఎదిగేలా చేయాలి. సస్య విప్లవానికి నాంది పలకాలి. మన అసవరాలకు సరిపడా కందులు, మిరప, ఇతర పంటలను రైతులు చెమటోడ్చి పండించినా వాటిని కొనుగోలు చేయడం లేదు. రైతుల సమస్యలు రాజకీయ పక్షాలకు ప్రచార కార్యక్రమంగానే మిగిలిపోయాయి. పాలకపక్షం అయినా, ప్రతిపక్షం అయినా రైతుల సమస్యలను పరిష్కరించడానికి చిత్తశుద్ధితో ఆలోచించడం లేదు. గిట్టుబాటు ధరలు లేక వచ్చిన ఆదాయం కూలీల ఖర్చుకు సరిపోతుంది. మార్కెట్‌లో రైతును దోచుకునే శక్తులు నిరాటంకంగా విజృంభిస్తూనే ఉన్నాయి. వ్యవసాయ ఉత్పత్తి వ్యయాలు అనేక రెట్లు పెరిగిపోవడంతో పాటు విత్తనాల దగ్గర నుంచి నకిలీలు రైతులను కుంగదీస్తున్నాయి.

## ఓదార్పులతో మళ్లీ జగన్ రాజకీయం

● రాజకీయ పటాటోపం ప్రదర్శించేలా కార్యక్రమం

● పోలీసులను తిట్టి చిల్లర నేతగా విమర్శలపాలు



**అమరావతి,ఏప్రిల్10:** ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి బాగా ఇష్టమైన ఓదార్పు ఇప్పుడు మళ్లీ మొదలు పెట్టారు. కేవలం ఓదార్పుకే పరిమితం కాకుండా ఓదార్పు రాజకీయాలు చేపట్టారు. ఇటీవల కాలంలో ఆయన తన పటాటోపం చూపేందుకు ఓదార్పులను ఎంచుకున్నారు. రాజకీయంగా బలప్రదర్శన చేస్తున్నారు. అంతేగాకుండా పోలీసులను బట్టలూడదీసి కొడతానని అంటున్నారు. ఐదేళ్ల పాటు సిఎంగా పనిచేసిన వ్యక్తి ఇలాంటి మాటలు మాట్లాడి పోలీస్ వ్యవస్థ ప్రతిష్టను దెబ్బతీసారు. గతంలో తన రాజకీయ ప్రస్థానంలో ఆయన ఓదార్పు యాత్రలతో ప్రజల వద్దకు వెళ్లేవారు. అధికారంలో ఉన్నప్పుడు ఎవరు ఆపదలో ఉన్నా వారికి ఓదార్పు దక్కడలేదు. అంగన్‌వాడీలు రెండునెలలుగా సమ్మెచేస్తున్నా కనీసం వారిని ఓదార్చలేదు. అలాగే అమరావతి రైతులను ఐదేళ్లుగా దూరం పెట్టారు. అమరావతి రైతుల నుంచే ఆయన ఓదార్పు మంత్రాన్ని పక్కన పెట్టారు. అప్పుడు ఎలాంటి విషయంలోనూ ఓదార్పును ప్రకటించడం లేదు. అలాగే ఎవరు ఎలాంటి ఆందోళనతో ఉన్నా అస్సలు పట్టించుకోలేదన్న విమర్శలు ఉన్నాయి. పాదయాత్రతో అమరావతి ఉద్యమాన్ని తారాస్థాయికి తీసుకుని వెళ్లినా చడీచప్పుడు లేకుండా పోయింది. అంగన్‌వాడీలు, మున్సిపల్ సిబ్బంది, టీచర్ల ఆందోళన వంటి విషయాల్లో కూడా జగన్ ఏనాడు కూడా ఓదార్పు చేపట్టలేదు. అప్పుడు ఆందోళనలపై ఎక్కడా స్పందించకుండా ఉన్నారు. ఆందోళన చేసిచేసిన అమరావతి రైతులకు కూడా నీరసం వచ్చేలా చేయడంలో జగగన్ విజయం సాధించారనే చెప్పాలి. మొత్తంగా ఐదేళ్లుగా రాజధాని అన్నది లేకుండా చేసుకున్న ఘనత జగన్‌కే దక్కుతుంది. ఇకపోతే సమస్య ఏదైనా ప్రజలు ఆందోళన చేస్తున్నా వారిని పలకరించి ఓదార్చ లేదు. గతంలో ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి ప్రతిరోజూ తన క్యాంప్ కార్యాలయంలో ప్రజలను కలిసి విజ్ఞప్తులు స్వీకరించేవారు. ఆయన కుమారుడు జగన్మోహన్ రెడ్డి ఇందుకు పూర్తి భిన్నంగా పాలనా వ్యవహార శైలి సాగింది. తనకు నచ్చిన లేదా అవసరమైన అతి కొద్దిమంది వ్యక్తులను మినహా ఎవరినీ ఆయన కలవరన్న విమర్శలు ఉన్నాయి. రాజధాని అమరావతికి భూములు ఇచ్చిన రైతులతోపాటు ఇతర వర్గాల ప్రజలు ఆందోళన బాట పట్టినా జగన్మోహన్ రెడ్డి చలించ లేదు. వారిని కలసి ఓదార్చ లేదు. రైతులకు అపా యింట్‌మెంట్ ఇవ్వ డానికి కూడా ఆయన ముందుకు రాలేదు. రైతులకు ఏమి కావాలో కనుక్కుని సమస్య పరిష్కరించండని కూడా చెప్పలేదు. వారిని పెయిడ్ ఆర్టిస్టులుగానే చూశారు. రాజధాని విషయమై ప్రజలలో గందరగోళం నెలకొన్నప్పటికీ ఈ విషయంలో ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి తాను పట్టిన రాజధానికి మూడు పట్టణాలు అన్న తీరులో కాలం గడిపారు. అధికారంలో లేనప్పుడు రాషట్రమంతా ఓదార్పు చేశారు. ప్రజలు నమ్మి ఓటేశారు. మొత్తంగా సిఎం అయ్యాక జగన్ వైఖరి చాలా మందికి ఆశ్చర్యం కలిగించింది. అంగన్‌వాడీలను ఉద్యోగాల నుంచి తొలగించ మని ఆదేశాలు ఇచ్చారే తప్ప పిలిచి మాట్లాడాలని ఎక్కడా చెప్పలేదు. తమ ఆవేదనను ఎవరికి చెప్పుకోవాలో తెలియక అనేకవర్గావారు మదనపడ్డ రోజులు చూశాం. ఇదంతా గతం. ఇప్పుడు మళ్లీ ఓదార్పులు అసవరం. రాజకీయంగా నిలదొక్కుకోవాలంటే నిలవాలి. గెలవాలంటే ప్రజలను ఓదార్చాలి. అందుకే రాప్తాడు పర్యటనలో డ్రామాలకు తెరలేపారు. నానా హంగామా సృష్టించారు. ఓదార్పుగా కాకుండా తన రాజకీయ దర్పం ప్రదర్శించే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో పోలీసులపై నోరు పారేసుకున్నారు. వారిని అనరాని భాషలో తిట్టారు.

## నకిలీ విత్తనాలతో జాగ్రత్త

● గుర్తింపు దుకాణాల నుంచే కొనాలి

**నిజామాబాద్,ఏప్రిల్10:** ఎవరు విత్తనాలు కొనుగోలు చేసనా, దుకాణాదారు నుంచి పక్కాగా రషీదు తీసుకోవాలని వ్యవసాయాధికారులు హెచ్చరించారు. విత్తనాల విషయంలో రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని, లైసెన్స్ కలిగిన ఫర్టిలైజర్ దుకాణాల్లోనే విత్తనాలు కొనుగోలు చేయడంతోపాటు విధిగా బిల్లు తీసుకోవాలని వ్యవసాయాధికారులు సూచించారు. వ్యవసాయ వానాకాలం సీజన్‌లో రైతులకు అందజేసేందుకు విత్తనాలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. వరి, జీలుగు, పెసర, కందులు తదితర విత్తనాలను ఆయా మండలకేంద్రాల్లోని సహకార సంఘాలు ద్వారా రైతులకు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ప్రైవేటుగా కొనుగోలు



చేసేందుకు గానూ హైబ్రీడ్‌కు చెందిన పత్తి విత్తన ప్యాకెట్లు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. ఇదిలావుంటే జిల్లాలోధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడంతో పాటు రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నారు.రైతులు పండించిన ప్రతి ధాన్యంగింజ కొనడానికి అధికారులు ఏర్పాట్లు చేశారు. మండల కేంద్రాల నుంచి ధాన్యం కొనుగోలు చేస్తున్న మిల్లర్లు, ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌లో ధాన్యం కొనుగోలు వివరాలు పొందుపరిచేలా చర్యలు తీసుకున్నారు. ప్రతిరోజు ఎంత ధాన్యం వచ్చింది, ఎంత నిలువ చేసింది, రైతులకు ఏ రోజు బిల్లులు చెల్లించనున్నారనే సమా చారాన్ని ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేశారు.

# ఔట్ కాదు నాటౌట్.. అంపైర్ తో రియాన్ పరాగ్ గొడవ

ఐపీఎల్ 2025 23వ మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ రాజస్థాన్ రాయల్స్‌తో తలపడింది. బుధవారం (ఏప్రిల్ 9) అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ అద్భుతమైన బ్యాటింగ్ తో పాటు సూపర్ బౌలింగ్ తో రాజస్థాన్ రాయల్స్ పై భారీ విజయాన్ని అందుకుంది. ఈ మ్యాచ్ లో టాస్ గెలిచిన రాజస్థాన్ కెప్టెన్ సంజూ శాంసన్ మొదట ముందుగా బౌలింగ్ చేయాలని నిర్ణయించుకున్నాడు. గుజరాత్ 20 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 217 పరుగులు చేసింది. భారీ టార్గెట్ లో బ్యాటింగ్ కు దిగిన రాజస్థాన్ జట్టు 19.2 ఓవర్లలో 159 పరుగులు మాత్రమే చేసింది. దీంతో 58 పరుగులు తేడాతో రాజస్థాన్ పై గుజరాత్ విక్టరీ అందుకుంది.అయితే, మ్యాచ్‌లో రియాన్ పరాగ్ విషయంలో పెద్ద వివాదం నెలకొంది. రాజస్థాన్ ఇన్నింగ్స్‌లో అతను ఔట్ అయిన తర్వాత, అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో మరో డ్రామా కనిపించింది అతను అవుట్ అయ్యాడా లేదా అని సోషల్ మీడియాలో హాట్ టాపిక్ మొదలైంది. టాస్ గెలిచిన రాజస్థాన్ కెప్టెన్ సంజూ శాంసన్



ముందుగా బౌలింగ్ చేయాలని నిర్ణయించుకున్నాడు. గుజరాత్ 20 ఓవర్లలో 6 వికెట్లకు 217 పరుగులు చేసింది. 218 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో రాజస్థాన్ జట్టు 14 బంతుల్లోనే 12 పరుగులకే తొలి రెండు వికెట్లు కోల్పోయింది.దీని తరువాత, రియాన్ పరాగ్ బ్యాటింగ్ చేయడానికి క్రీజులోకి వచ్చాడు. అతను మూడు సిక్సర్లు కొట్టడంతో రాజస్థాన్‌ను తిరిగి ఆటలోకి తీసుకువచ్చాడు. అదే జోష్ లో బ్యాటింగ్ చేస్తున్న సమయంలో కుల్వంత్ ఖేజ్రోలియా చేతిలో అవుట్ అయ్యాడు. రియాన్ 14 బంతుల్లో 26 పరుగుల ఇన్నింగ్స్ లో ఒక ఫోర్, 3 సిక్సర్లు బాదాడు. రాజస్థాన్ ఇన్నింగ్స్ ఏడో ఓవర్లో కుల్వంత్ ఖేజ్రోలియా బౌలింగ్ చేయడానికి వచ్చాడు. పరాగ్ తన నాలుగో బంతిని సరిగ్గా ఆడలేకపోయాడు. బంతి వికెట్ కీపర్ జోస్ బట్లర్ చేతుల్లోకి వెళ్ళింది. అతను గట్టిగా అప్పీల్ చేశాడు. దీంతో అంపైర్ అతన్ని అవుట్ అని ప్రకటించాడు.రియాన్ పరాగ్ సమీక్ష తీసుకోవాలని నిర్ణయిం ^కున్నాడు. ఎందుకంటే బంతి బ్యాట్‌కు తగలలేదు. బ్యాట్ నేలను తాకినప్పుడు శబ్దం వచ్చింది. కానీ, అతన్ని అవుట్ గా ప్రకటి ంచారు. రివ్యూలో థర్డ్ అంపైర్ అలా అనుకోలేదు. అతను ఆన్-ఫీల్డ్ అంపైర్ నిర్ణయాన్ని సమర్థించాడు.థర్డ్ అంపైర్ కూడా అవుట్ ఇచ్చిన తర్వాత రియాన్ పరాగ్ కోపంగా ఉన్నాడు. అతను ఫీల్డ్ అంపైర్ తో చాలా సేపు వాదించాడు. బంతి బ్యాట్‌కు తగలలేదని అతను వారికి వివరించడానికి ప్రయత్నించాడు. కానీ, బయటకు వెళ్ళమని కోరారు.

# గూగుల్ పేలో ట్రాన్సాక్షన్స్ ఎలా డిలీట్ చేయాలో తెలుసా

మనం యూపీఐ యాప్ ద్వారా ఎవరెవరికి డబ్బులు పంపించాము. ఎక్కడెక్కడ స్కాన్ చేసి పేమెంట్ చేశానమే వివరాలన్నీ ట్రాన్సాక్షన్ హిస్టరీలో భద్రంగా ఉంటాయనే విషయం తెలిసిందే. అయితే కొన్ని సందర్భాల్లో మనం చేసిన లావాదేవీలు ఇతరులకు తెలియకూడదని భావిస్తుంటాం. కానీ హిస్టరీలో ఉన్న మనం చేసిన ట్రాన్సాక్షన్ తాలుకూ వివరాలను డిలీట్ చేయడం సాధ్యంకాదు. అయితే గూగుల్ పేలో హిస్టరీని డిలీట్ చేసే అవకాశం ఉందని మీకు తెలుసా.? అదెలాగో స్టెప్ బై స్టెప్ ప్రాసెస్ ఇప్పుడు తెలుసుకుందాం. ఇలా లాగిన్ అయిన వెంటనే మీరు ఏ రోజు ఎక్కడెక్కడ పేమెంట్స్ చేశారో వివరాలు వస్తాయి. పక్కనే కనిపించే '%౩%' మార్క్‌ని క్లిక్ చేస్తే సరిపోతుంది. మీ




ట్రాన్సాక్షన్ హిస్టరీలో ఉన్న వివరాలు డిలీట్ అవుతాయి. నోట్: ఈ ఆప్షన్ కేవలం గూగుల్ పేలో మాత్రమే అందుబాటులో ఉంది. ఫోన్‌పే ఇలా ట్రానాక్షన్ వివరాలను డిలీట్ చేసే అవకాశం లేదు. కాబట్టి ఎమైనా వ్యక్తిగత లావాదేవీలు ఉంటే గూగుల్ పేలో చేసుకొని ఇలా డిలీట్ చేసుకోవచ్చన్నమాట.

# ఒక్క చాన్స్.. సీన్ సితారే అంటున్న కోహ్లీ



ఐపీఎల్‌లో దాదాపుగా అందరు స్టార్లు కనీసం రెండు టీమ్స్‌కు ఆడారు. కానీ ఒకే జట్టుకు ఆడుతూ వచ్చిన అరుదైన ఆటగాళ్లలో కింగ్ విరాట్ కోహ్లీ ఒకడు. క్యాష్ రిచ్ లీగ్‌లోకి డెబ్యూ ఇచ్చినప్పటి నుంచి ఇప్పటిదాకా రాయల్ చాలెంజర్స్ బెంగళూరుకు మాత్రమే ఆడుతూ వస్తున్నాడు విరాట్. ఆ టీమ్ ఒక్కసారి ట్రోఫీ నెగ్గకపోయినా అతడు జట్టు మారలేదు. ఇతర టీమ్స్ నుంచి భారీ ఆఫర్లు వచ్చినా ఆర్సీబీకి స్టిక్ అయిపోయాడు కింగ్. అలాంటోడు బెంగళూరులో ఆడిన తొలినాళ్లను తాజాగా గుర్తుచేసుకున్నాడు. అప్పట్లో ఒక్క చాన్స్ ఇచ్చి ఉంటే కథ మరోలా ఉండేదని అన్నాడు. ఇంతకీ విరాట్ ఎందుకీ వ్యాఖ్యలు చేశాడనేది ఇప్పుడు చూద్దాం..రియల్ జర్నీ స్టార్ట్స్ఆర్సీబీ తరఫున ఆడిన తొలి 3 సీజన్లలో తనకు సరైన అవకాశాలు దక్కలేదన్నాడు కోహ్లీ. టాపార్డర్‌లో ఆడాలని ఎంతగానో అనుకున్నానని.. కానీ ఆ చాన్స్ దక్కలేదన్నాడు. లోయర్ ఆర్డర్‌లోనే తనను ఆడిస్తూ వచ్చారని తెలిపాడు. అందుకే ఆ మూడేళ్లు ఎంత ప్రయత్నించినా ఐపీఎల్‌లో తన ముద్ర వేయలేకపోయానని వాపోయాడు కింగ్. 2011 నుంచి పరిస్థితులు మారిపోయాయని.. ఆ ఏడాది నుంచి తాను 3వ నంబర్‌లో బ్యాటింగ్ చేయడం మొదలుపెట్టానని పేర్కొన్నాడు కోహ్లీ. అప్పటి నుంచి రియల్ ఐపీఎల్ జర్నీ స్టార్ట్ అయిందని.. మళ్లీ వెనుదిరిగి చూసుకోవాల్సిన అవసరం రాలేదన్నాడు.కథ మరోలా కోహ్లీ.

# సాయి సుదర్శన్ సూపర్ షో.. రాజస్థాన్ పై గుజరాత్ సూపర్ విక్టరీ



ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2025లో శుభ్ మన్ గిల్ కెప్టెన్సీలోని గుజరాత్ టైటాన్స్ వరుస విజయాలతో దూసుకుపోతోంది. బ్యాటింగ్, బౌలింగ్ లో అదరగొడుతూ మరోసారి ఆల్ రౌండ్ ప్రదర్శనతో భారీ విజయాన్ని అందుకుంది. సంజూ శాంసన్ కెప్టెన్సీలోని రాజస్థాన్ టీమ్ పై ఏకంగా 58 పరుగుల తేడాతో గుజరాత్ విజయాన్ని అందుకుంది.ఐపీఎల్ 2025 23వ మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ రాజస్థాన్ రాయల్స్‌తో తలపడింది. బుధవారం (ఏప్రిల్ 9) అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ కు ఈ సీజన్‌లో ఐదు మ్యాచ్‌ల్లో ఇది ఇది నాలుగో గెలుపు. దీంతో పాయింట్ల పట్టికలో టాప్ లోకి చేరింది. కాగా, గత 5 మ్యాచ్‌ల్లో రాజస్థాన్‌కు ఇది మూడో ఓటమి. పాయింట్ల పట్టికలో ఆర్ఆర్ ఏడో స్థానంలోకి చేరుకుంది. ఈ మ్యాచ్ లో టాస్ గెలిచిన రాజస్థాన్ కెప్టెన్ సంజూ శాంసన్ మొదట ముందుగా బౌలింగ్ చేయాలని నిర్ణయించుకున్నాడు. గుజరాత్ 20 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 217 పరుగులు చేసింది. భారీ టార్గెట్ లో బ్యాటింగ్ కు దిగిన రాజస్థాన్ జట్టు 19.2 ఓవర్లలో 159 పరుగులు మాత్రమే చేసింది. దీంతో రాజస్థాన్ వరుస రెండు విజయాల పరంపరకు అహ్మదాబాద్‌లో బ్రేక్ పడింది. గుజరాత్ ఇన్నింగ్స్ లో సాయి సుదర్శన్ సూపర్ నాక్ ఆడాడు. కేవలం 53 బంతుల్లోనే 82 పరుగుల ఇన్నింగ్స్ ను ఆడాడు. అలాగే, జోస్ బట్లర్ 36, షారుక్ ఖాన్ 36 పరుగుల ఇన్నింగ్స్ లను ఆడారు. రాజస్థాన్ బౌలర్లలో తుషార్ దేశ్ పాండే 2, తీక్షణ 2 వికెట్లు తీసుకున్నారు.భారీ టార్గెట్ ఛేదనలో రాజస్థాన్ కు మంచి నిరాశపరిచాడు.

# అందరి దృష్టి ఆ కంపెనీపైనే.. ఇందులో పెట్టుబడి పెడితే లాభాల పంట ఖాయం



లిమిటెడ్.. ఈ కంపెనీ గురించి పెద్ద ఎత్తున చర్చ నడుస్తోంది. ఇది వచ్చే రోజుల్లో పెట్టుబడిదారులకు భారీ లాభాలను తీసుకొచ్చే అవకాశమున్న స్టాక్‌గా నిపుణులు భావిస్తున్నారు. ఈ కంపనీ డిజిటల్ మీడియా, సోషల్ మీడియా మార్కెటింగ్ వంటి వేగంగా అభివృద్ధి చెందుతున్న రంగాల్లో పనిచేస్తోంది. ఇప్పుడు ఈ కంపెనీ అంతర్జాతీయ స్థాయిలో తన వ్యాపారాన్ని విస్తరిస్తోంది. తాజాగా హాంకాంగ్‌కు చెందిన ప్రఖ్యాత ఐటీ కంపెనీ స్టార్ ఐటీ సొల్యూషన్స్ లిమిటెడ్ నుంచి సుమారు రూ. 60 కోట్లు విలువైన ఆర్డర్‌ను లిమిటెడ్ పొందింది. ఇది సంస్థ చరిత్రలోనే అతిపెద్ద ఒప్పందంగా ఉండడంతో పాటు, దీని భవిష్యత్తు దిశను మలిచే గేమ్‌చేంజర్ కావచ్చు.ఈ ఒప్పందం కంపెనీ అభివృద్ధికి కొత్త దారిని చూపిస్తుంది, అలాగే మార్కెట్‌లో దీనిని మల్టీబ్యాగ్గర్ స్టాక్‌గా పరిగణిస్తున్నారు. రూ. 14 వద్ద ఉండే ఈ అండర్‌వాల్యూడ్ స్టాక్ ఒక అరుదైన అవకాశంగా మారింది. లిమిటెడ్ ప్రస్తుతం బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజ్ లిస్ట్ అయ్యింది. దీని షేర్ ధర రూ. 14గా ఉంది. సంస్థ మార్కెట్ క్యాప్ ప్రస్తుతం ?40 కోట్లుగా ఉంది. అయితే, నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఈ అంతర్జాతీయ ఆర్డర్ లాంటి ఒప్పందాల్ల వల్ల కంపెనీ విలువ త్వరలోనే రూ. 50 కోట్ల నుంచి రూ. 100 కోట్లకు చేరే అవకాశముంది. ప్రస్తుత షేర్ ధర, కంపెనీ బుక్ వాల్యూపై కన్నా తక్కువగా ట్రేడవుతోంది దీని అర్థం, ఇది ప్రారంభ దశలోనే ఈ స్టాక్‌లో ప్రవేశించి మల్టీబ్యాగ్గర్ ప్రయాణంలో భాగస్వాములయ్యే అరుదైన అవకాశమని చెప్పవచ్చు.కంపెనీ ట్రాక్ రికార్డ్, అంతర్జాతీయ గుర్తింపు పెరుగుతోంది. లిమిటెడ్ ఇప్పటికే దేశీయ, అంతర్జాతీయ ప్రాజెక్టులపై అనేక ముఖ్యమైన డిజిటల్ పనులను విజయవంతంగా పూర్తి చేసింది. కానీ ఈ కొత్త రూ. 60 కోట్ల ఒప్పందం కంపెనీ కార్యకలాపాల స్థాయిని, టీమ్ బలాన్ని, బ్రాండ్ పొజిషనింగ్‌ను కొత్త ఎత్తుకు తీసుకెళుతుంది. ఈ డీల్ ద్వారా కంపెనీ ప్రపంచ ప్రమాణాలకు తగిన విధంగా పనిచేయగలదని నిరూపించుకుంది. ఇంకా, భవిష్యత్తులో ఇలాంటి మరిన్ని అంతర్జాతీయ ప్రాజెక్టులు రావచ్చనే ఆసక్తికర అవకాశాన్ని కూడా ఈ ఒప్పందం సూచిస్తోంది.

ఆర్థిక పనితీరు భారీగా మెరుగవుతోంది. కంపెనీ ఆర్థిక పరంగా కూడా స్పష్టమైన వృద్ధి దిశగా సాగుతోంది. పోలిస్తే, లాభాలు 375% పెరిగాయి.

# కొత్త కాంట్రవర్సీలో టీమిండియా

టీమిండియా మాజీ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ చిక్కుల్లో పడ్డాడు. రిటైర్మెంట్ అనంతరం కామెంటేటర్‌గా పని చేస్తున్న వీరూ.. చలాకీగా మాట్లాడుతూ, ఆట గురించి విశ్లేషణలు చేస్తూ అదరగొడుతున్నాడు. ప్రస్తుతం ఐపీఎల్-2025లో వ్యాఖ్యానం చేస్తూ ఫ్యాన్స్‌ను ఎంటర్‌టైన్ చేస్తున్నాడు. అలాంటోడు నార్త్ ఇండియాలో ఎక్కువగా కనిపించే ఓ కమ్యూనిటీ గురించి చేసిన కామెంట్స్ ఇప్పుడు వివాదాస్పదంగా మారాయి. కోల్‌కతా నైట్ రైడర్స్-లక్నో సూపర్ జియాంట్స్ మ్యాచ్ సందర్భంగా కామెంట్రీలో అతడు చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.క్షమాపణ చెప్పాల్సిందే..ఆ కమ్యూనిటీ ప్రజలు ఉత్తర్ ప్రదేశ్, రాజస్థాన్, హరియాణా.. ఇలా చాలా చోట్ల ఉన్నారని సెహ్వాగ్ అన్నాడు. అయితే ప్రాంతాన్ని బట్టి వాళ్లు మాట్లాడే భాష మారినా, బుర్ర వాడే తీరులో ఏమాత్రం తేడా లేదంటూ సెటైర్ వేశాడు. దీంతో వీరూపై విమర్శల వాన కురుస్తోంది. ఓ కులం మొత్తాన్ని ఇలా ఎలా



అంటారని.. వీరూ మర్యాద ఇవ్వడం నేర్చుకోమంటూ కొందరు నెటిజన్స్ అతడిపై సీరియస్ అవుతున్నారు. ఒక కమ్యూనిటీని ఇలా అర్థం చేసుకోవడం కరెక్ట్ కాదని అంటున్నారు. దీన్ని ఒప్పుకునేదే లేదంటూ వీరూపై కారాలు మిరియాలు నూరుతున్నారు. సెహ్వాగ్ సారీ చెప్పక తప్పదని మరికొందరు నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. కాగా, సెహ్వాగ్ కూడా అదే కమ్యూనిటీకి చెందిన వ్యక్తి కురుస్తోంది.

# ఒలింపిక్స్‌లో క్రికెట్.. ఆ 6 జట్లకే ఆడే చాన్స్.. గట్టి షాకే



ప్రపంచ క్రీడా సంబురమైన ఒలింపిక్స్‌లో ఎన్నో రకాల గేమ్స్ ఉన్నాయి. అయితే ఎంతో పాపుల ^రిటీ, క్రేజ్ కలిగిన క్రికెట్ మాత్రం విశ్వక్రీడల్లో కనిపించదు. దీంతో ఒలింపిక్స్‌లో జెంటిల్మన్ గేమ్ ఉంటే అదిరిపోతుందని చాలా మంది స్పోర్ట్స్ లవర్స్ కోరుకున్నారు. ఎట్టకేలకు ఆ కల నెరవేరనుంది. లాస్ ఏంజిల్స్ ఆతిథ్యం ఇవ్వ న ున్న ఒలింపిక్స్-2028లో చేరుస్తున్నారు.

# రూ.60వేల కంటే తక్కువ ధరకే ఎలక్ట్రిక్ స్కూటర్, ఇది కొంటే ఎన్నో స్పెషల్ బెనిఫిట్స్

ఈ స్కూటీ ఒక్కసారి ఛార్జ్ చేస్తే 80 కి.మీ.ల రేంజ్ ని అందిస్తుంది. ఇది అల్లాయ్ వీల్స్‌తో వస్తుంది. ఎరుపు, నీలం, తెలుపు రంగులలో లభిస్తాయి.మీకు ఎలక్ట్రిక్ వెహికల్స్ కొనుక్కోవాలని ఉందా? అది కూడా తక్కువ ధరకే రావాలి.. మనకు బెస్ట్ మైలేజ్ ఇవ్వాలి అని అనుకుంటున్నారా? అయితే.. మీ కోసమే మార్కెట్లోకి కొత్త స్కూటీ అడుగుపెట్టింది.గ్రీవ్స్ ఎలక్ట్రిక్ మొబిలిటీ లిమిటెడ్ కి చెందిన ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన బ్రాండ్ ఆంపియర్ మరో కొత్త మోడల్ స్కూటీ మార్కెట్లోకి విడుదల చేసింది. రియో80 పేరిట విడుదల చేసిన ఈ స్కూటీ ధర కేవలం రూ.59,900 కే కావడం గమనార్హం. ఈ ఎలక్ట్రిక్ స్కూటర్ కొనడం వల్ల మీకు అదనపు బెనిఫిట్స్ కూడా ఉన్నాయి.ఇది కొన్నవారికి లైసెన్స్, రిజిస్ట్రేషన్ కూడా అవసరం



లేదు.ఈ స్కూటీ గరిష్ట వేగం గంటకు 25 కిలో మీటర్ల కంటే తక్కువ కావడం గమనార్హం . ఈ స్కూటర్ లో చాలా ఫీచర్లు ఉన్నాయి. రియో 80 లో కలర్ బ్యాటరీ టెక్నాలజీ, ఫ్రంట్ డిస్క్ బ్రేక్‌లు, కీలెస్ స్టార్ట్ ఫంక్షనాలిటీ ఉన్నాయి. ఇది ఒక్కసారి ఛార్జ్ చేస్తే 80 కి.మీ.ల రేంజ్ ని అందిస్తుంది. ఇది అల్లాయ్ వీల్స్‌తో వస్తుంది. ఎరుపు, నీలం, తెలుపు రంగులలో లభిస్తాయి.

చౌకైన ఎలక్ట్రిక్ స్కూటర్‌ఈ నెలలో భారతదేశం అంతటా దీని పంపిణీ ప్రారంభమవుతుందని కంపెనీ అధికారులు తెలిపారు. భారతదేశం అంతటా ఎలక్ట్రిక్ మొబిలిటీని మరింత అందుబాటులోకి తీసుకురావాలనే ఇలా చేస్తున్నాం అని గ్రీవ్స్ ఎలక్ట్రిక్ మొబిలిటీ మేనేజింగ్ డైరెక్టర్, కె విజయ్ కుమార్ అన్నారు .ఇంధన ధరలు పెరుగుతుండటంతో వాటికి ప్రత్యామ్నాయం కోసం అందరూ ఎలక్ట్రిక్ స్కూటర్ వైపు అడుగులు వేస్తున్నారు. అందుకే..భారతదేశంలో పెరుగుతోంది.

# దమ్మున్టే రండి చూస్కుందాం.. గిల్ మాస్ వార్నింగ్



ఐపీఎల్-2025 ఆరంభానికి ముందు గుజరాత్ టైటాన్స్‌పై పెద్దగా ఆశల్లేవు. కెప్టెన్ శుబ్‌మన్ గిల్, జోస్ బట్లర్ లాంటి ఇద్దరు, ముగ్గురు తప్పితే స్క్వాడ్‌లో తోపు బ్యాటర్లు లేరు. బౌలింగ్‌లోనూ రషీద్ ఖాన్, మహ్మద్ సిరాజ్ తప్పితే పేరున్న స్టార్లు లేరు. దీంతో ఈ టీమ్ ప్లేఆఫ్స్ చేరడం కష్టమేనని అంతా అనుకున్నారు. కానీ గుజరాత్ మ్యాచ్ మ్యాచ్‌కూ మెరుగుపడుతూ.. పాయింట్స్ టేబుల్‌లో టాప్ ర్యాంక్‌కు దూసుకొచ్చింది. వరుస విజయాలతో టేబుల్ టాపర్‌గా నిలిచింది. ఉన్న వనరులను అద్భుతంగా వినియోగించుకుంటూ టాప్ టీమ్స్‌కు షాక్ ఇస్తూ రచ్చ చేస్తోంది జీటీ. ఈ నేపథ్యంలో ఆ జట్టు సారథి శుబ్‌మన్ గిల్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. తమను తక్కువ అంచనా వేయొద్దంటూ ప్రత్యర్థులకు హెచ్చరికలు జారీ చేశాడు. అతడు ఇంకా ఏమన్నాడంటే..రాజస్థాన్ రాయల్స్‌తో అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియం వేదికగా బుధవారం జరిగిన కీలక పోరులో గుజరాత్ గెలిచింది. 58 పరుగుల భారీ తేడాతో విజయం సాధించింది. దీంతో మ్యాచ్ అనంతరం గిల్ ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశాడు. మంచి టార్గెట్ సెట్ చేశామని.. మొదటి 3 నుంచి 4 ఓవర్లలో బ్యాటింగ్ చేయడం కష్టమైందన్నాడు. సాయి సుదర్శన్, జోస్ బట్లర్ ఆడిన తీరు అద్భుతమని మెచ్చుకున్నాడు అన్నాడు .

# తగ్గుతుందన్నారు..కానీ ఏకంగా రూ.29,400 పెరిగిన పసిడి

మెరికా-చైనా మధ్య పెరుగుతున్న వాణిజ్య ఉద్రిక్తతల కారణంగా వీటి ధరలు పుంజుకున్నాయి. అమెరికా, చైనా దేశాలు ఒకదానిపై మరొకటి సుంకాలను ప్రకటిస్తున్న నేపథ్యంలోనే బంగారం ధరలు పెరగడం విశేషం. ఈ క్రమంలో ఏప్రిల్ 10, 2025న హైదరాబాద్‌లో 24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ.2,940 పెరిగి, రూ.93,380కి చేరింది.



# తమ కొడుకు చిత్రంతో సుమ, రాజీవ్ కనకాలకి భారీ నష్టం.. ప్రీరిలీజ్ ఈవెంట్స్ తో వచ్చిందంతా పోయిందా

సుమ, రాజీవ్ కనకాల దంపతులు టాలీవుడ్ లో గుర్తింపు ఉన్న సెలెబ్రిటీలు. సుమ యాంకర్ గా టాలీవుడ్ లో నంబర్ 1 పొజిషన్ లో కొనసాగుతున్నారు. తెలుగులో హైయెస్ట్ పైడ్ యాంకర్ సుమనే కావడం విశేషం. ఇక రాజీవ్ కనకాల టాలీవుడ్ లో సీనియర్ నటుడిగా కొనసాగుతున్నారు. సుమ, రాజీవ్ కనకాల దంపతులకు ఒక కొడుకు, కుమార్తె సంతానం. 2023లో సుమ, రాజీవ్ కనకాల తమ కొడుకు రోషన్ ని హీరోగా లాంచ్ చేశారు. రోషన్ నటించిన తొలి చిత్రం బబుల్ గమ్. రొమాంటిక్ ఎంటర్టైనర్ గా తెరకెక్కిన ఈ చిత్రం ఆశించిన స్థాయిలో సక్సెస్ కాలేదు. కానీ రోషన్ పెర్ఫార్మెన్స్ కి మంచి మార్కులు పడ్డాయి. ఈ చిత్రానికి డబ్బులు పెట్టింది సుమ, రాజీవ్ కనకాల దంపతులే. ఈ విషయాన్ని రాజీవ్ కనకాల ఓ ఇంటర్వ్యూలో రివీల్ చేశారు.



సుమ, రాజీవ్ ఈ చిత్రంతో చాలా డబ్బు నష్టపోయారట. కోట్లల్లో లాస్ వచ్చినట్లు వార్తలు వచ్చాయి. దీని గురించి రాజీవ్ కనకాల మాట్లాడుతూ.. బబుల్ గమ్ మూవీతో మాకు మొత్తం నష్టమే. ఓటీటీ ద్వారా కొంత, శాటిలైట్ కొంత డబ్బులు వచ్చాయి తప్ప మిగిలిందంతా లాసే అని రాజీవ్ తెలిపారు. కోట్లల్లో నష్టం ఉంటుంది అని అన్నారు. ఈ చిత్రంతో జరిగిన ఒకే ఒక పాజిటివ్ అంశం ఏంటంటే రోషన్ నటనకి ప్రశ ంసలు దక్కాయి. ఈ మూవీ తర్వాత రోషన్ కోసం దాదాపు 70 కథలు వచ్చాయి. తన కొడుకు కోసం కథలు తీసుకువచ్చిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు అని రాజీవ్ కనకాల తెలిపారు.

త్వరలో ఏదో ఒక చిత్రం సెట్ కావాలని కోరుకుంటున్నట్లు రాజీవ్ తెలి పారు. ఇన్నేళ్ళలో సుమ కనకాల ప్రీ రిలీజ్ ఈవెంట్స్, టీవీ షోల ద్వారా కోట్లల్లో సంపాదించింది.

# తీరని విషాదం.. స్టార్ కమెడియన్ సంతానం స్నేహితుడు లోల్లు సభ ఆంటోనీ మృతి

విజయ్ టీవీ స్టాండప్ కామెడీ కార్యక్రమం ద్వారా చాలా మంది నటులు వెండితెరకు పరిచయమయ్యారు. ఆ విధంగా లోల్లు సభ కార్యక్రమం ద్వారా తమ ప్రతిభను చాటుకొని ఈరోజు కోట్లు సంపాదిస్తున్న నటులు ఎవరంటే నటుడు సంతానం మరియు యోగి బాబు. వీళ్లిద్దరూ కామెడీ నటులుగా సినీ పరిశ్రమలోకి అడుగుపెట్టినప్పటికీ ప్రస్తుతం కథానాయకులుగా నటిస్తున్నారు.శేషు గత సంవత్సరం మరణించారు:ఈ కార్యక్రమం ద్వారా స్వామినాథన్, మనోహర్, జీవా, మారన్, పళనియప్పన్ తదితరులు వరుసగా కొన్ని అవకాశాలను అందిపుచ్చుకొని ప్రస్తుతం నటిస్తున్నారు. అంతేకాకుండా ఉత్తరపట్టి రామసామి సినిమాలో తన నటనతో చాలా మందిని ఆకట్టుకున్న శేషు గత సంవత్సరం అనారోగ్యం కారణంగా మరణించారు.లోల్లు సభ ఆంటోనీ:ఇతని తర్వాత ఈ సంవత్సరం మరొక లోల్లు సభ సెలబ్రిటీ మరణించడం బాధాకరంగా ఉంది. గత రెండు సంవత్సరాలుగా ఆస్తమా



మరియు వివిధ సమస్యలతో బాధపడుతున్నట్లు చెబుతున్న లోల్లు సభ ఆంటోనీ మరణించారు. అతను సంతానంకు అత్యంత సన్నిహితుడు. అతని వైద్య ఖర్చులను సంతానం భరించారని గత సంవత్సరం ఒక ప్రైవేట్ యూట్యూబ్ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పారు.ఆంటోనీ చికిత్స విఫలమై మరణించిన సంఘటన:సినిమా అవకాశాలు వచ్చినప్పటికీ చేతిలో డబ్బు ఉండడంతో సంతానం మాట వినకుండా కొన్ని తప్పుడు స్నేహాలతో ఏర్పడిన పరిచయం తన ఈ పరిస్థితికి కారణమని అన్నారు. ప్రారంభంలో ఆస్తమా ఉందని గుర్తించిన తరువాత ఊపిరితిత్తులలో నీరు ఉందని చెప్పి దాన్ని తొలగించారు. ఊపిరితిత్తులకు సమస్య వచ్చిన తరువాత కాలికి వెరికోస్ వ్యాధి వచ్చింది. వరుసగా అనేక ఆరోగ్య సమస్య లను ఎదుర్కొన్న లోల్లు సభ ఆంటోనీ చికిత్స విఫలమై మరణించిన సంఘటన ప్రస్తుతం అతని సన్నిహిత వర్గాల వారిని దిగ్భ్రాంతికి గురిచేసింది. సంతానంతో సహా చాలా మంది నేరుగా వెళ్లి అతని భౌతిక కాయానికి నివాళులు అర్పించినట్లు సమాచారం.

## జాక్ మూవీ రివ్యూ, రేటింగ్..

సిద్దు జొన్నలగడ్డ టిల్లు స్క్వేర్ పాపులర్ అయ్యాడు. వెంట వెంటనే రెండు టిల్లు మూవీస్‌తో వచ్చి ఆడియెన్స్ ని అలరించారు. కడుపుబ్బ నవ్వించాడు. దీంతో సిద్దుని టిల్లుగానే గుర్తు పెట్టుకున్నారు ఆడియెన్స్. ఇక ఇప్పుడు దాన్నుంచి బయటకు వచ్చి అనే చిత్రంలో నటించాడు సిద్దు జొన్నలగడ్డ.ఇందులో బేబీ ఫేమ్ వైష్ణవీ చైతన్య హీరోయిన్‌గా నటించింది. బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వం వహించిన ఈ మూవీని శ్రీవెంకటేశ్వర సినీ చిత్ర పతాకంపై బీవీఎస్ఎన్ ప్రసాద్ నిర్మించారు. ఈ మూవీ నేడు గురువారం(ఏప్రిల్ 10)న విడుదలైంది. మరి సినిమా ఎలా ఉంది? జాక్‌గా టిల్లు అలరించారా అనేది రివ్యూలో తెలుసుకుందాం. పాబ్లో నెరుదా అలియాస్ జాక్(సిద్దు జొన్నలగడ్డ) ఒక డిఫరెంట్ ఎనర్జీ ఉన్న అబ్బాయి. లైఫ్‌లో ఏం కావాలనేది క్లారిటీ లేదు. అనేక గేమ్స్ ట్రై చేసి ఎక్కడా ఫిట్ కాడు. దీంతో చివరికి రా ఏజెంట్ కావాలనుకుంటాడు. అందుకోసం సొంతంగా పలు క్రైమ్ కేసులను స్టడీ చేస్తాడు. సెలక్షన్‌కి సంబంధించిన ఇంటర్వ్యూలో తాను స్టడీ చేసిన కేసులను చూపించి ఇంప్రెస్ చేస్తాడు. జాబ్ కన్ఫర్మేషన్ కి ఇంకా టైమ్ ఉన్నా, తాను దేశం కోసం పనిచేయాలని నిర్ణయించుకుంటారు.మరో ఐపీఎస్ అధికారి(సుబ్బరాజు)తో కలిసి టెర్రరిస్ట్ ఎటాక్‌ని ఆపాలని ప్రయత్నిస్తుంటాడు. ఈ క్రమంలో ఓ ఉగ్రవాదిని పట్టుకుంటాడు. అదే సమయంలో రా అధికారి మనోజ్ కుమార్(ప్రకాష్ రాజ్)ని సైతం కిడ్నాప్ చేసి బంధిస్తాడు. మనోజ్ కుమార్ రా అధికారి అని తెలియక అతన్ని కూడా ఉగ్రవాదిగా భావిస్తాడు.అయితే జాక్ ఏం చేస్తున్నాడో తనకు తెలియాలని అతని తండ్రి (నరేష్) లోకల్ ప్రైవేట్ డిటెక్టీవ్ సంస్థకి డీల్ ఇస్తాడు. దీంతో భానుమతి(వైష్ణవీ చైతన్య) రంగంలోకి దిగుతుంది. జాక్‌ని ఫాలో అవుతుంది. జాక్ కిడ్నాప్ చేసి దాచిన ఉగ్రవాదులు ఉన్న చోటుకి వచ్చి మనోజ్ కుమార్‌ని కాకుండా టెర్రరిస్ట్ కట్లు విప్పేస్తుంది. ఈ లోపు జాక్ వచ్చి అతన్ని పట్టుకునే ప్రయత్నం చేసినా తప్పించుకుంటాడు. దీంతో జాక్ రా ఏజెంట్‌గా సెట్ కాడని చెప్పి అధికారులు పంపిస్తారు.అయినా తానేంటో నిరూపించుకోవాలని నిర్ణయించుకుంటాడు. తప్పించుకున్న టెర్రరిస్ట్ నేపాల్‌లో ఉన్నాడని తెలుసుకుని అక్కడికి వెళ్తాడు. జాక్ గురించి తెలుసుకునేందుకు భానుమతి కూడా వెళ్తుంది. అలాగే రా టీమ్ కూడా టెర్రరిస్ట్ కోసం వెళ్తుంది. మరి అక్కడ ఏం జరిగింది? టెర్రరిస్ట్ లను పట్టుకున్నారా? టెర్రరిస్ట్ ఛీఫ్ అబ్దుల్ రెహ్మాన్ గురించి తెలిసిన నిజం ఏంటి? జాక్ అక్కడ కూడా రా ఏజెంట్‌కి తలనొప్పిగా మారాడా? వారికి హెల్ప్ చేశాడా? చివర్లో ఎలాంటి ట్విస్ట్ లు చోటు చేసుకున్నాయనేది వస్తాయి.



# ఆగడు సినిమా ఫ్లాప్‌కి కారణం అతనే.. శ్రీనువైట్లకు అన్యాయం చేసిన పటాస్ డైరెక్టర్

శ్రీనువైట్ల తీసిన దూకుడు భారీ విజయాన్ని అందుకోవడంతో ఆగడు సినిమా అవకాశాన్ని మహేష్‌బాబు ఇచ్చారు. అయితే సినిమా డిజాస్టర్ అయ్యింది. దీంతో శ్రీను వైట్లకు అవకాశాలు తగ్గిపోయాయి. రీసెంట్‌గా హీరో గోపచంద్ తో విశ్వం సినిమా తీశారు. అయితే అదికూడా ఫ్లాప్ కావడం.. నిర్మాతలకు పీడకలను మిగిల్చింది. అయితే.. ఆగడుతో శ్రీనువైట్ల ఫాల్‌డౌన్ మొదలైందని సినీవర్గాలు చెబుతున్నాయి. ఆ సినిమాకు సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ అయిన అనిల్‌రావిపూడి డైలాగ్, స్క్రిప్ట్ కోసం పనిచేశాడు. అతను చేసిన ఓ తప్పు వల్లే ఆగడు ఫ్లాప్ అయ్యిందట.అనిల్ రావిపూడి, శ్రీనువైట్ల కలిసి ఆగడు సినిమాకంటే ముందే పలు సినిమాల్లో కలిసి పనిచేశారు. అనిల్ మంచి టైమింగ్‌తో డైలాగ్‌లు రాస్తుండటంతో అది నచ్చి.. ఆగడు డైలాగ్స్, స్క్రిప్ట్ వర్క్‌ని అతనికి అప్పజెప్పారు. మొదటిపార్ట్ వరకు అనిల్, వైట్ల కలిసి పనిచేశారు. సరిగ్గా రెండో పార్ట్ సినిమా షూటింగ్ ప్రారంభమవుతుంది అన్న సమయంలో అనిల్‌కు పటాస్ సినిమాతో డైరెక్టర్‌గా అవకాశం వచ్చింది.

దీంతో పటాస్ సినిమాకే అనిల్ రావిపూడి సమయం కేటాయించాల్సి వచ్చింది. ఆగడు ఫస్టాఫ్ కామెడీగా తీయగా..



రెండో హాఫ్‌లో కాస్త సెంటిమెంట్‌తో తీస్తే బాగుంటుందని అనిల్ రావిపూడికి ఆలోచన వచ్చిందట. ఈ విషయాన్ని డైరెక్టర్ శ్రీనువైట్లకు చెబుదామని సినిమా సెట్లోకి వెళ్లగా.. అప్పటికే సెకండాఫ్‌ను చిత్రబృందం ప్రారంభించిందని అనిల్ రావిపూడి ఓ ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చారు.

దర్శకుడు శ్రీనువైట్ల కూడా అప్పటికే సెకండాఫ్ ఉన్న స్క్రిప్ట్ బలంగా నమ్మడంతో తాను సలహా ఇచ్చేందుకు వెనకడుగు వేసినట్లు అనిల్ అంటున్నారు. సినిమా ఫ్లాప్ తర్వాత ఆరోజే దర్శకుడు వైట్లకు తన మనసులో ఆలోచన పంచుకుని ఉంటే బాగుండేదని.. ఇప్పటికీ తాను ఆ విషయంలో గిల్టీగా ఫీలవుతున్నట్లు బాధపడుతున్నారు అనిల్. పటాస్ సినిమా తొలిభాగం ఫుల్ కామెడీతో చేసి రెండో హాఫ్‌లో సెంటిమెంట్, హీరోయిజం ఎలివేట్ అయ్యేలా చేయడం వర్కౌట్ అయ్యిందని అనిల్ రావిపూడి చెబుతున్నారు.

ఆగడుకి కూడా అదివిధంగా ప్లాన్ చేస్తే.. పటాస్ సెకండాఫ్, ఆగడుకి వచ్చేదని అన్నారు.

పటాస్ సినిమా వల్ల ఆగడుకి పూర్తిస్థాయిలో పనిచేయ లేకపో యానని అనిల్ చెప్పుకొచ్చారు. అందువల్లే సినిమా సరిగా ఆడలేదని అన్నారు. ఏ సినిమా అయినా తీసేటప్పుడు


ఇది ఫ్లాప్ అవుతుందని ఎవరికీ తెలియదని, కొన్నిసార్లు మన జడ్జిమెంట్ రాంగ్ అవుతుంటుందన్నారు.

# అల్లు అర్జున్ ను పట్టించుకోని టాలీవుడ్ స్టార్స్ చివరకు మహేష్ బాబు కూడా హ్యాండిచ్చాడుగా

పుష్ప రెండు సినిమాలతో టాలీవుడ్ ఇమేజ్ ను మరో మెట్టు ఎక్కించాడు ఐకాన్ స్టార్ అల్లు అర్జున్. పాన్ ఇండియా హీరోగా సరికొత్త చరిత్ర సృష్టించాడు. బాహుబలి రికార్డ్స్ కూడా బ్రేక్ చేసి.. టాప్ లోకి ఎక్కి కూర్చున్నాడు అల్లు అర్జున్. ఆయన నటించిన పుష్ప2 1800 కోట్లకు పైగా కలెక్షన్స్ ను వసూలు చేసింది. ఓన్లీ నార్త్ లోనే 800 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది సినిమా. ఇంత సాధించిన అల్లు అర్జున్ కు టాలీవుడ్ షాక్ ఇచ్చింది. అసలు విషయం ఏంటంటే ఏప్రిల్ 8న అల్లు అర్జున్ బర్త్ డే. ఆయన ఈసారి 43వ పుట్టినరోజును చాలా ఘనంగా జరుపుకున్నాడు. తన నెక్స్ట్ మూవీ ఎవరితో చేస్తున్నది క్లారిటీ ఇచ్చాడు బన్నీ. తమిళ స్టార్ డైరెక్టర్ అట్లీతో.. భారీ బడ్జెట్ పాన్ ఇండియా మూవీని ప్రకటించాడు ఐకాన్ స్టార్. దాంతో ఫ్యాన్స్ అంతా దిల్ ఖుష్ అయ్యారు. తమ అభిమాన హీరో మరో సారి రచ్చ చేయబోతున్నందుకు ఎంతో సంతోషించారు. అయితే ఈ సంతోషంతో పాటు ఫ్యాన్స్ లో ఓ బాధ కూడా కనిపిస్తోంది, అదేంటంటే..? ఈసారి అల్లు అర్జున్ బర్త్ డేను టాలీవుడ్ పెద్దగా పట్టించుకోలేదు. టాలీవుడ్ స్టార్స్ ఎవరు అల్లు అర్జున్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు చెప్పలేదు. యంగ్ టైగర్ ఎన్టీఆర్ తో పాటు సమంత, రకుల్ ప్రీత్ సింగ్, రష్మిక, బర్త్ డే ను పట్టించుకోలేదు.



# కోట్లల్లో ఆఫర్.. అయినా పాన్ మాసాల యాడ్స్ ని రిజెక్ట్ చేసిన టాప్ 5 హీరోలు



సినిమాలు స్టార్లను తయారుచేస్తాయి. సినిమాల సక్సెస్ తోనే వీరికి అభిమానులు ఏర్పడతారు. అందుకే చాలామంది తమ ప్రోడక్ట్స్ ప్రమోషన్ కోసం స్టార్స్ ని వాడుకుంటారు.సినిమాలే సినిమా స్టార్లను తయారు చేస్తాయి. అభిమానుల ప్రేమను సంపాదిస్తేనే స్టార్ స్టేటస్ వస్తుంది. ఇండియాలో నటులను దేవుడిలా చూసే అభిమానులు చాలా మంది ఉన్నారు. అందుకే వాళ్ళు ఏం చెప్పినా కాదనకుండా వింటారు. దీన్నే వ్యాపారంగా చేసుకునేందుకు కొంతమంది నటులు యాడ్స్‌లో నటించి కోట్లు సంపాదిస్తున్నారు.కొన్ని యాడ్స్ వివాదాస్పదంగా ఉంటాయి. అందులో ఒకటి పాన్ మసాలా యాడ్. టాప్ స్టార్స్ పాన్ మసాలా యాడ్స్‌లో నటించడం పెద్ద దుమారం రేపింది. డైరెక్ట్‌గా పాన్ మసాలా పేరుతో యాడ్స్ చేయకపోయినా, ఇలాంటి యాడ్స్ వల్ల స్టార్స్ తరచూ వివాదాల్లో చిక్కుకుంటున్నారు. బాలీవుడ్ టాప్ స్టార్స్ షారుఖ్ ఖాన్, సల్మాన్ ఖాన్, అజయ్ దేవగన్ పాన్ మసాలా యాడ్స్‌లో నటించారు.అయితే, ఎన్ని కోట్లు ఇచ్చినా ఇలాంటి యాడ్స్‌లో నటించని యాక్టర్స్ కూడా ఉన్నారు. అలా చాలా కోట్ల రెమ్యూనరేషన్ తో వచ్చిన పాన్ చూద్దాం.

# ఛీ ఇదేం పని ప్రియాంక.. అందరి ముందు అలా చేసేసిందిగా



ప్రముఖ నటి ప్రియాంక జైన్ తెలుగు ప్రేక్షకులకు సుపరిచితురాలే. 2018లో 'చెల్తే చల్తే' అనే సినిమాతో టాలీవుడ్ కి ఎంట్రీ ఇచ్చింది. ఆ తర్వాత పలు సీరియల్స్ ద్వారా మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. మౌన రాగం, జానకి కలగనలేదు సీరియల్స్ తో ఆడియన్స్ లో మంచి క్రేజ్ తెచ్చుకుంది. ఆ ఫేమ్ తోనే బిగ్ బాస్ లోకి కూడా వెళ్లి టాప్ 5 కంటెస్టెంట్స్ లో ఒకరిగా నిలిచింది. ఇక అప్పటి నుంచి సీరియల్స్ తగ్గించిన ఈ భామ.. యూట్యూబ్ వీడియో లతో, సోషల్ మీడియా పోస్టులతో ఫాలోవర్స్ ని పెంచుకుంటుంది.ప్రస్తుతం బుల్లితెర నటుడు శివకుమార్ తో రిలేషన్ లో ఉన్న ఈమె.. అతనితో కలిసి ప్రాంక్ వీడియోలు చేస్తూ అభిమానులను అలరిస్తుంది. ప్రస్తుతం కలిసే ఉంటున్న ఈ జంట.. యూట్యూబ్ వీడియో లతో పాటు పలు కార్యక్రమాల్లో సైతం పాల్గొంటూ ఉంటారు. అయితే బిగ్ బాస్ కి వెళ్లక ముందు అచ్చ తెలుగు అమ్మాయిల పద్ధతిగా ఉండే ప్రియాంక.. బిగ్ బాస్ వెళ్లొచ్చాక రూట్ మార్చింది. పొట్టి డ్రెస్సుల్లో అందాలను ఆరబోస్తూ, పిచ్చి పిచ్చి ప్రాంక్ వీడియోలతో కాలం గడిపేస్తుంది.రీసెంట్ గానే పవిత్రమైన తిరుమల అలిపిరి నడక మార్గంలో పిచ్చి పిచ్చి రీల్స్ చేసి నెటిజన్లతో తివాట్లు పెట్టించుకున్నారు.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794